జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 19 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 284 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:34 AM , సూర్యాస్తమయం : 05:58 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నేడు నగరానికి కేంద్ర ఎన్నికల కమిషనర్ రాక

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు. ఆ తర్వాత.. సాయంత్రం ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీశైలానికి బయలుదేరి వెళతారు. శనివారం ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి

మిగతా1 2లో..

## గణతంత్ర వేడుకల అతిథిగా యూరోపియన్ నేతలు?

న్యూఢిల్లీ,డిసెంబర్18(ప్రజాజ్యోతి): జనవరి 26వ న గణతంత్ర దినోత్సవ వేడుకలకు యూరోపియన్ యూనియన్ నేతలు రాబోతున్నట్టు సమాచారం. ప్రతి సంవత్సరం జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏదో ఓ దేశాధినేతని భారత్ ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. తొలిసారిగా బహుళ-దేశాల కూటమికి

మిగతా 2లో..

# ఇప్పటికైనా బీఆర్ఎస్ బుద్ధిగా మసులుకోవాలి



- పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి
- రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
- బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం కూడా సీట్లు దక్కలేదు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం
- ఎన్నికలపై అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం
- ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ÷ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు.

మిగతా 2లో..



## ప్రధాని మోడీకి మరో గౌరవం

### ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ,డిసెంబర్18(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

## నదీ జలాలపై బీఆర్ఎస్ ద్రోహం

- దమ్ముంటే కేసీఆర్ చర్చకురావాలి
- అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం
- మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం
- కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి

మిగతా 2లో..




## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థుల ఫలితాలు గురువారం విడుదల య్యాయి. సెలక్షన్ లిస్టును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గ్రూప్-3కి 1,370 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో జరిగిన గ్రూప్-3 పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. జూనియర్ అసిస్టెంట్, ఎల్‌డి స్టెనో, టైపిస్ట్,

మిగతా 2లో..

## వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- గాంధీ ఆశయాలను ముందుకు తీసుకొెళుతున్నాం
- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడి
- మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్త బిల్లు
- రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రియాంక



న్యూఢిల్లీ,డిసెంబర్18(ప్రజాజ్యోతి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై

మిగతా 2లో..

## అటవీశాఖ భూములే

### తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట

### 102 ఎకరాల భూమి అటవీశాఖదే అని తేల్చిన సుప్రీం

### స్వాధీనం చేసుకుని నోటిఫై చేయాలని సిఎస్‌కు ఆదేశం




న్యూఢిల్లీ,డిసెంబర్18(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉ

మిగతా 2లో..

## రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం

### సీఎం రేవంత్ రెడ్డి నిర్వాకం వల్లే..

### మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు

మెదక్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్ల అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్ లు, మ్యాప్ లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి

మిగతా 12లో..

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధంకండి

### భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి

- సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
- ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం
- యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కేటీఆర్



యాదాద్రి భువనగిరి, డిసెంబర్18(ప్రజాజ్యోతి): జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,

మిగతా 12లో..



## కాంగ్రెస్ అగ్రనేతలకు వేధింపులు

### నిరసనలకు కాంగ్రెస్ దిగడంతో ఉద్రిక్తత

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): నగరంలోని గాంధీభవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. నేషనల్ హెరాల్డ్

మిగతా 2లో..



## ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

### లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన వైనం

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): అవినీతికి పాల్పడ్డ ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. నిర్మల్, ఖమ్మం జిల్లాలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా బైంసా మండలంలో తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి భీమన్న గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి రూ. 9వేలు ఫోన్ పే ద

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి!

ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్టు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

## నదీ జలాలపై బీఆర్ఎస్ ద్రోహం

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం మరోమారు స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.

## వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ

# ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఏ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. అనంతరం సభను వాయిదా వేశారు. మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

## ఇప్పటికైనా బీఆర్ఎస్ బుద్ధిగా

# మసులుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమితి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉ ంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహరు, ధనసరి అనసూయ సీతక్కలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం.. ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండిండినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, 27 వేల కోట్ల రూపాయల మేరకు సున్నా వడ్డీకే మహిళా సమాఖ్యలకు రుణాలు, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం, వందేళ్లుగా జరగని బీసీ కులగణన చేపట్టడం, పేదలకు మంచి విద్యను అందించాలన్న ప్రయత్నాలు... ఇలా అనేక అంశాల్లో ప్రభుత్వం ఒక క్రమపద్ధతిలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒకవైపు ఆదాయాన్ని పెంచుకుంటూ దుబారాను తగ్గిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరక్కుండా ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ తాపత్రయమని ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులకు సంబంధించి పూర్తి వివరాలతో శాసనసభలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

## 22ఏ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత

**అమరావతి,డిసెంబర్18)** : 22ఏ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఏ భూముల వివాదాల పరిష్కారంపై తొలి




ఎజెండాగా చేపడతామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవివాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు నేరుగా ఓనర్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలు, 22ఏ భూములపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు తెలిపారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సీఎం తెలిపారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు నియంత్రించండని, భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోండని ఎస్పీలకు చంద్రబాబు ఆదేశించారు. అలానే విశాఖలో భూ వివాదాల్లో నేతల జోక్యంపై డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తావించారు. భూ వివాదాల్లో కొందరు రాజకీయ నేతల జోక్యం ఉంటోందని, ఆ అంశంలో తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి పవన్ కల్యాణ్ తెచ్చారు. డిప్యూటీ సీఎం తెలిపిన అంశంపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూ వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉ ండాల్సిందేనని అన్నారు. పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉ ండటానికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఉ న్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు అధికమయ్యాయో విశ్లేషించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అలాగే మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని.. మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని వివరించారు. అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని ఆయన సోదాహరణగా వివరించారు. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పారు. డీహెచ్ఎంఎస్.. ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న ఈ సమావేశంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు వివరించారు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామన్నారు. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు.

## నేడు నగరానికి కేంద్ర ఎన్నికల కమిషనర్ రాక

మొదటిపేజీ తరువాయి..

ఆలయంలో మహా హారతి కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్శనలో హైదరాబాద్‌లోని చారిత్రక ప్రదేశాలైన గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటి వాటినీ సందర్శించే అవకాశం ఉంది. అనంతరం.. డిసెంబర్ 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ల తో జ్ఞానేష్ కుమార్ సమావేశమై.. ఎన్నికల ప్రక్రియపై మార్గదర్శకాలు, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశం ఎన్నికల విధానాలను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించే అవకాశముందని తెలుస్తోంది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ సందర్శన రాష్ట్ర ఎన్నికల యంత్రాంగానికి మరింత ఊతమివ్వనుందని అధికారులు భావిస్తున్నారు. అదేరోజు రాత్రి తిరిగి ఢిల్లీ వెళతారు.

## గణతంత్ర వేడుకల అతిథిగా యూరోపియన్ నేతలు?

మొదటిపేజీ తరువాయి..

చెందిన నాయకులు భారత్ రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరుకాబోతున్నట్టు తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్‌తో భారత్ అతిపెద్ద వాణిజ్య ఒప్పందం ఖరారయ్యే దశలో ఉంది. అలాగే భారత్-ఈయూ మధ్య వ్యూహాత్మక భాగస్వామం ఉ ంది. ఈ నేపథ్యంలో 2026 జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాను ఆహ్వానించినట్టు వార్తలు వస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరిలో న్యూఢిల్లీలో భారత్-ఈయూ సమ్మిట్ జరగనుంది. దాదాపు అదే సమయంలో ఈ నాయకులు భారత్‌కు రాబోతున్నట్టు సమాచారం.భారత్-ఈయూల మధ్య చాలా కాలంగా ఉచిత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి(ఎనిటతిజీ ఇఠ స్గ÷జీబితినీనిబ). వచ్చే ఏడాది జనవరిలో ఈ చర్చల్లోనూ పురోగతి సాధించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా అధిక సుంకాల నేపథ్యంలో యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందం గురించి భారత్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో భారత్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ పూర్తవుతుందని ఈయూ ట్రేడ్ కమిషనర్ మరోస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..


జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితర పోస్టులను భర్తీ చేసేందుకు నిర్వహించిన పరీక్షకు సుమారు 2.5 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు.గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల తుది తీర్పుకు లోబడి ఈ ఫలితాల ఎంపిక ఉంటుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఒక్క ఖాళీని ప్రస్తుతం విత్‌హెల్డ్ లో ఉంచింది కమిషన్. తప్పుడు వివరాలు సమర్పించినట్లు తేలితే ఎంపికను రద్దు చేస్తామని కమిషన్ హెచ్చరించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ అగ్రనేతలకు వేధింపులు

మొదటిపేజీ తరువాయి..

కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌ను ఈడీ కేసులతో వేధిస్తున్నారని పార్టీ శ్రేణులు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు. భాజపా కార్యాలయం వరకు వెళ్లేందుకు పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నిరసనకు అనుమతి లేదని చెప్పారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు ముఖ్యనేతలు గాంధీభవన్‌కు చేరుకున్నారు. నిరసనకు పోలీసుల నిరాకరించడంతో నేతలు అక్కడే బైఠాయించారు. భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## అటవీశాఖ భూములే



మొదటిపేజీ తరువాయి..

న్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.సుదీర్ఘ విచారణ తర్వాత ద్విసభ్య ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. అది పూర్తిగా అటవీ భూమి అని.. దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని తేల్చి చెప్పింది. భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కులు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోట్గి÷ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం సూచించింది.

## ఆడుతూ పాడుతూఘనంగా అయ్యప్ప వెటాతులై

- అటవీ మార్గంగా ఉత్సవ విగ్రహ ఊరేగింపు
- పాల్గొన్న అయ్యప్ప స్వాములు



**ఖానాపూర్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** కలియుగ ఆరాధ్య ఆపద్బాంధవుడు హరిహర సుతుడు అయ్యప్ప స్వామి వేట తులై అటవీ యాత్ర కార్యక్రమంనిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో గురువారం ఆడుతూ పాడుతూ ఘనంగా నిర్వహించారు ఉదయం వందలాది మంది అయ్యప్ప స్వాములు స్థానిక అయ్యప్ప ఆలయం వెనక లగల శివ సాయి జంగల్ హనుమాన్ అటవీ మార్గాన మస్కాపూర్ అర్బన్ పార్క్ మీదుగా స్థానిక శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి తిరిగి అడవి మార్గాన తిరిగి అయ్యప్పస్వామి ఉత్సాహ విగ్రహాన్ని ఆలయాన్ని చేరుకునే వరకు వేటాతులై,ఆటలాడుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా అయ్యప్ప స్వాములు భజనలతో ఊరేగించారు పోలే ప్రాంగణం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు అయ్యప్ప దీక్ష పరులతో పాటు భక్త ప్రజలు పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు అయ్యారు ఈ సందర్భంగా అటవీ ప్రాంతమంతా అయ్యప్ప స్వామి నామ స్మరణతో మారు మోగింది.

## నేడు బిజెపి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ

- జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ వెల్లడి
- పాల్గొననున్న రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు



**ఖానాపూర్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** జిల్లా వ్యాప్తంగా బిజెపి బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచి తదుపరి ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులందరికీ ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో జరగనున్న కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు తో పాటు బిజెపి ఎల్ పి నేత నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉపనేత అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తో పాటు ఎంపీ గెడం నగేష్ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు పాల్గొంటారన్నారు నూతనంగా స్థానిక ఎన్నికల్లో గెలిచిన ఆయా మండల గ్రామాల్లో గల సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సంబంధిత నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరారు తిరిగి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పని చేయాలని రితిష్ రాథోడ్ పిలుపునిచ్చారు.

# శ్రీ వీరాంజనేయ శివ సాయి కార్యవర్గం ఏర్పాటు

**నూతన సర్పంచులకు సన్మానం**





**ఖానాపూర్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో భక్తాదులతో నిర్మించిన శ్రీ శివ సాయి పథకం జంగల్ ఆలయ కమిటీ పూర్తి కార్యవర్గాన్ని గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఎన్నుకున్నారు అనంతరం రానున్న సాయిబాబా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు.

కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు రామోజుల రామకృష్ణ శశిధర్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు.

**మండల అధికారులకు సన్మానం :** ప్రతి గురువారం ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో రమాకాంత్ ఎంపీఓ రత్నాకర్ రావులతో పాటు సిబ్బంది పాల్గొనగా ఆలయ కమిటీ అధికారులను సైతం ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులుకొక్కుల ప్రదీప్ సమన్వయకర్త రాము నాయక్ అంకం రాజేందర్ ఆకుల శ్రీనివాస్ కొత్తపల్లి సురేష్ కరిపే శ్రీనివాస్ ద్యావత రాజేశ్వర్ సంజీవరావు బీసీ రాజన్న శేఖరయ్య శ్యామ్ సుమిత్ శెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పుతో ప్రజాస్వామ్యం గెలిచింది

- బిజెపి ఉపాధి పథకాన్ని తొలగిస్తే ఊరుకోం
- కాంగ్రెస్ పార్టీ ధర్నాలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీపై ఈడీ పెట్టిన కేసులను సుప్రీంకోర్టు కొట్టివేయడం శుభ పరిణామం అని దీంతో ప్రజాస్వామ్యం గెలిచిందని ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నేషనల్ ఫెరాల్డ్ కేసులో సుప్రీంకోర్టు సోనియా గాంధీపై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టిన కేసును తప్పు పట్టిన సందర్భంగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్ర స్థానిక గాంధీ పార్కులోని గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిజెపి పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. స్వయంగా సుప్రీంకోర్టు బిజెపికి మొట్టికాయలు వేయడం హర్షనీయమని అన్నారు. బిజెపి అవలంబిస్తున్న విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నాయని రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే బిజెపి లక్ష్యమని అన్నారు. దేశంలోనే పేదలందరినీ ఆదుకోవడం కొరకు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పెట్టి కూలీలందరిని ఆదుకుంటే అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల బొజ్జు పటేల్ ఆగ్రహం వెల్లుబుచ్చారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు కుట్ర పన్నుతోందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమున్దలి, సారంగాపూర్ మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 21న కోతుల నివారణ సమావేశం కార్యవర్గం ఏర్పాటు

- ఉద్యమకర్త అమంద శంకర్ వెల్లడి





**ఖానాపూర్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ ప్రాంతంలో మితిమీరి పోతున్న పోతుల సమస్య నివారణ పట్ల ఈనెల 21 ఆదివారం ఉదయం సమావేశం నిర్వహించడం జరుగుతుందని కోతుల ఉద్యమ కర్త అమందశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు సమావేశంవిద్యానగర్‌లోని బ్రాహ్మణ సంఘంలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు ఉంటుందన్నారు కోతుల నివారణ ఉద్యమం ఉధృతం కావాలిలంటే సంబంధించిన వ్యక్తులు మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ఉండి కోతుల నివారణ ఉద్యమానికి కట్టుబడి పనిచేసే వాళ్లను మున్సిపల్ ఎన్నికలలో గెలిపిద్దాం అన్నారు. ఈ విషయంపై ఆదివారం చర్చించడం జరుగుతుందన్నారు అలాగే అడవిలో పండ్ల చెట్ల పెంపకం అడవిలో పండ్ల చెట్లు పెరిగే వరకు కోతులను తత్కాలికంగా ఊరు నుండి తరలించే ఏర్పాట్ల గురించి చర్చ ఉంటుంది అన్నారు. అవసరమైతే ఆదివారం రోజే కోతుల ఉద్యమం నివారణ కమిటీ ఏర్పాటు చేస్తామని శంకర్ తెలిపారు. మీటింగ్‌కు వచ్చిన వారిని మాత్రమే గ్రూపులో కొనసాగించాలని నిర్ణయించా మన్నారు చాలామంది బయట కోతుల గురించి డిస్కషన్ చేస్తున్నారు కానీ వాటి నివారణకు ఏం చేద్దామని ఒక్కరు కూడా అడగడం లేదని ఆరోపించారు. అందరూ సకాలంలో మీటింగ్ కు హాజరు కావాలని అన్నారు.

## రీ శ్రీ శ్రీ గంగరాజ్ భీమన్న - దేవరకుప్పాదేవి భీమన్న జాతర మహోత్సవంలో కబడ్డీ పోటీలు





**వాంకిడి డిసెంబర్, 18 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలం చౌపన్ గూడ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీశ్రీ గంగరాజ్ భీమన్న - దేవరకుప్పాదేవి భీమన్న జాతర మహోత్సవం సందర్భంగా కబ్బడి పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు నిర్వాహకులు హృదయపూర్వక స్వాగతం పలికారు. కబడ్డీ పోటీలను చౌపన్ గూడ గ్రామ స్థానిక సర్పంచ్ దుర్వ జైనుబాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ, కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం జల్పాత్ రావులు అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ పోటీల్లో చౌపన్ గూడ గ్రామం నుంచి, వాంకిడి మండలం పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. జాతర సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమాలు గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై నేటి నుంచి ఇంటింటా సర్వే

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత





**మంచిర్యాల, 18, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** జాతీయ కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు మంచిర్యాల జిల్లాలో కుష్ఠువ్యాధి నివారణపై ఇంటింటికి తిరిగి సర్వే కార్యక్రమాన్ని చేపట్టుతున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల పట్టణంలోని ఆనంద నిలయం వృద్ధుల ఆశ్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు జిల్లాలో ఇంటింటికి తిరిగి సర్వే కార్యక్రమాన్ని చేపట్టుతున్నామని అవగాహన కలిపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని ఆనంద నిలయం వృద్ధుల ఆశ్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ తో కలిసి ఆమె ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రెటరీ మహేందర్, సత్యపాల్ రెడ్డి వైద్యాధికారి రాజీవ్ నగర్ డిపిఎం వో రాఘవయ్య, సిహెచ్ వోలు వెంకటేశ్వర్లు నాందేవ్, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి వంశపారేపర్యం కాదు, శాపము- పాపము కాదు

- జిల్లా వైద్యాధికారి డా.ఎస్.అనిత






**మంచిర్యాల, 18,డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** కుష్ఠ వ్యాధి వంశపారేపర్యం కాదని, శాపము పాపము కూడా కాదని, ఎవరికైనా రావచ్చని, మంచిర్యాల జిల్లా వైద్యాధి కారి డా. ఎస్. అనిత స్పష్టం చేశారు. గురువారం నుంచి ప్రారంభం అయిన ఈ వ్యాధి నివారణకు ఇంటింటా సర్వే కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడారు. కుష్టు వ్యాధి రోగులు సామాజిక జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని చేపట్టుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లెప్ట్ అని, బ్యాక్టీరియా వల్ల వచ్చే అతి సామాన్యమైన వ్యాధి ఇదని, ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుందని, ఇది చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బైర్గతం కావడానికి మూడు సంవత్సరముల నుంచి ఐదు సంవత్సరంల వరకు సమయం పడుతుందన్నారు. కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని దీనికి. ఇది వంశపారేపర్యం కాదు శాపము పాపము కాదు కుష్టు వ్యాధి రోగులు సామాజిక జీవితం గడపవచ్చని, ప్రభుత్వ పరంగా గుర్తించిన తర్వాత పౌలు ఔషధ చికిత్సతో ఎం డి టి 6 నెలల నుంచి 12 నెలల లోపల ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. కావున ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా అంగవైకల్యం నుంచి దూరం చేయవచ్చని, కావున ప్రజలందరూ గుర్తుంచు కోవాలన్నారు. ఎవరికైనా సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు రంగు రాయి రంగు కలిగిన మచ్చలు మచ్చలపైన స్పర్శ ఉండదని, నొప్పి ఉండదని,కావున ఆశ ఆరోగ్య కార్యకర్తలకు చూయించుకోగలరని కోరారు.

# కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

- జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి - ఏవో రాజేశ్వర్, మంచిర్యాలకు వినతిపత్రం



**మంచిర్యాల, 18,డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు.

ఈ మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏ.ఒ.రాజేశ్వర్‌కు వినతి ఇచ్చారు. ఈ సంద ర్భంగా బీసీ నాయకులు మాట్లాడారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ ఎత్తివేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లను అమలు చేయాలని, బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్లాగ్ పోస్టులు బీసీ వర్గాలకు వర్తింపచేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింపచేయాలని, జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,బిపి మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మా న్యాయమైన బిసిల డిమాండ్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖ పూరి భీమ్సేన్, వేముల అశోక్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆందోళనల ఫలితమే నేడు 34 శాతం లాభాల వాటా చెల్లింపు




**మంచిర్యాల, 18, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి విశ్రాంత కార్మికులకు 2024-25 సంవత్సరానికి సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల వాటాలో 34 శాతం వాటాను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల బ్యాంకు ఖాతాలలో గురువారం చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందనే విషయాన్ని పదవి విరమణ పొందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలియ జేస్తున్నదని తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశం లో మాట్లాడారు. ఈ లాభాల వాటా విశ్రాంత ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేసిన నిరసన, ఆందోళన కార్యక్రమాల వల్ల నే లాభాల వాటా చెల్లిస్తున్నారనే విషయాన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు గమనించాలని కోరారు. అదే విధంగా ఈ నెల 23 పిఎల్ఆర్ (బోనస్) దీపావళి బోనస్ ను కూడా చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందనే విషయన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు గమనించాలని కోరారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల వాటా దీపావళి బోనస్ వెంటనే చెల్లించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు చేసిన ఆందోళన, నిరసన కార్యక్రమాలకు స్పందించిన సింగరేణి యాజమాన్యం 18న లాభాల వాటా, 23 బోనస్, దీపావళి బోనస్ ను కూడా చెల్లించడానికి సర్క్యులర్ జారీ చేసిన సింగరేణి యాజమాన్యనికి మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం సింగరేణి యాజమాన్యానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు భీమ్ సేన్, అంజన్న, భిక్షపతి, బూర్ల జ్ఞాని, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20,21 తేదీలలో జరిగే ఐఎఫ్‌టియు జాతీయ జనరల్ కౌన్సిల్‌కు బయలుదేరిన రాష్ట్ర నాయకులు



**మంచిర్యాల, 18, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** బీహార్ రాష్ట్రంలో నీ కేహల్గామ్ పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 20, 21వ తేదీలలో జరగబోతున్నాయి. ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాలలో పాల్గొని ఈ ప్రాంతం కార్మికుల సమస్యల పైన చర్చించడం కోసం మంచిర్యాల జిల్లాలోని రాష్ట్ర నాయకులు బయలుదేరి వెళుతున్నారు. ఈ సందర్భంగా డి బ్రహ్మానందం (ఐఎఫ్‌టియు) భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, 2023 ఏప్రిల్‌లో తిరుపతిలో గత జాతీయ మహాసభలలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసిన పద్ధతిని చర్చించి కొత్త తీర్మానాలను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంటుందన్నారు. గతంలో తిరుపతి కేంద్రంగా జరిగిన ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి కార్మికుల పని భద్రత, కార్మిక చట్టాల అమలు కోసం, వేతనాల పెంపుదల, అవుట్సోర్సింగ్ కార్మికుల పర్మనెంట్ అంశాలలోపై పోరాటాలు చేసిన విధానాన్ని సమీక్షించి భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలను రూపొందించడం కొరకు ఈ జనరల్ కౌన్సిల్ జరగబోతుందన్నారు. గతంలో కొంతమేరకు విజయాలు సాధించిన ప్పటికి భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయాల్సిన అవసరం వుందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నూతన కోడ్స్ ను తీసుకురావడం వల్ల కార్మికులు హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడం లేదని, నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించడం లేదని, దేశంలోని నవరత్న, మినీరత్న, మహారత్న బిరుదులు పొందిన. ఈ దేశానికి లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూర్చి పెట్టే పరిశ్రమలను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా కార్పొరేట్ సంస్థలు ఆధాని, అంబానీలకు అమ్మడం కొరకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కోల్ ఇండియా లో కూడా దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను, బొగ్గు బ్లాక్ లను వేలం వేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల లో 130 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కను మరుగు అయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రంలోని కహల్గాం లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జాతీయ జనరల్ కౌన్సిల్ జరగబోతుందని, ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాలలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ చేయకుండా, కొత్త పరిశ్రమలను నెలకొల్పే విధంగా ఉద్యమాలు చేయడం, అదేవిధంగా బ్రిటిష్ కాలం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవడం కొరకు , రాష్ట్రంలో దేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని. ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనుక ఈ జాతీయ మహాసభలలో ఈ డిమాండ్స్ పైన తీర్మానాలు ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, మేకల రామయ్య, దుర్గం వెంకటనారాయణ, సునర్కార్ రాజేష్, ఆకుల వెంకన్న, ఇదునరీ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సత్తూర్ సాయి ప్రణీత్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వార్డు ప్రజలు

చిన్నంబావి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద మారూర్ గ్రామ పంచాయతీకి చెందిన సత్తూరు సాయి ప్రణీత్ గౌడ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా 10వ వార్డు సభ్యుడిగా పోటీ చేసి 14 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా సత్తూరు సాయి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన పదో వార్డు ప్రజలకు, ఓటర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, అందరి సహకారంతో 10వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల విజయం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిజాయితీగా సేవలందిస్తానని సత్తూరు సాయి ప్రణీత్ గౌడ్ స్పష్టం చేశారు.

## కన్మనూర్ లో బిజెపి, బీఆర్ఎస్ కూటమి ఘనవిజయం

అడ్డాకుల. డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలోని కన్మనూరు గ్రామంలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్ కూటమి బలపరిచిన అభ్యర్థి మునగల లక్ష్మీ 358




ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్ సాగర్ తెలిపారు. కన్మనూర్ గ్రామంలో 955 మంది ఓటర్లు ఉండగా టిఆర్ఎస్, బిజెపి కూటమి అభ్యర్థికి 640 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి 282 ఓట్లుపడ్డట్లు ఆయన తెలిపారు.

## గద్వాల ఎమ్మెల్యే తీరుపై మండిపడిన బాసు హనుమంతు నాయుడు

### -గద్వాల ఎమ్మెల్యే బి ఆర్ఎస్ పార్టీలోనే ఉంటే బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు ఎందుకు రాలేదు

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 18: గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని పై ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం అని చెప్పడంపై గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గద్వాల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు



బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గత సెప్టెంబర్ నెలలో కేటీఆర్ గద్వాల్ పర్యటనకు వచ్చినప్పుడు సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.? అదేవిధంగా మొన్న జరిగిన స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మీ ఫోటో పెట్టుకొని గ్రామాలలో ప్రచారం చేసి,గెలిచిన సర్పంచులను కాంగ్రెస్ సర్పంచులు అనిపించుకుని,నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని ఎమ్మెల్యే నిమిషానికి ఓ మాట మారుస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటే పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు,సభలకు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు.?ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో కూడా ప్రజలకు తెలియకపోవడంతో నియోజకవర్గ ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు.స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలోరాజారెడ్డి,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,మోనేష్,శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,తిమ్మప్ప గౌడ్,జాంపల్లి భరత్ సింహారెడ్డి,అంజి,రజినీబాబు,గంగాధర్,గోవర్ధన్,చిన్నయాదవ్, రాజు,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

### - కార్పొరేట్లకు దేశాన్ని దోచిపెడుతోందని బీజేపీపై సంజీవ్ ముదిరాజ్ విమర్శలు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ చౌరస్తా నుంచి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు ప్రయత్నించగా, కార్యాలయం సమీపంలో పోలీసులు భారీకేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్నారు.

భారీకేడ్లు దాటేందుకు నాయకులు యత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. అనంతరం మీడియాతో మాట్లాడిన సంజీవ్ ముదిరాజ్, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడానికి ఈడీ, సీబీఐలను ఇష్టానుసారంగా వినియోగిస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలను గట్టిగా ప్రస్తావిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. నేషనల్ హెరాల్డ్ జర్నలిజానికి సంబంధించిన వ్యవహారమని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ




అవలంబిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, దేశంలో బీజేపీని భూస్థాపితం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్, ఎపి మిథున్ రెడ్డి, సీజే బెనహర్, అజ్మత్ అలీ, బెక్కరి మధుసూదన్ రెడ్డి, ఫయాజ్, ఆవేజ్, రాములు యాదవ్, నాగరాజు, ప్రవీణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 21న జాతీయ మెగా లోక్-అదాలత్

### - సైబర్ నేరాలు, చిన్న మొత్తాల రీఫండ్‌కు సత్వర పరిష్కారం - ఎస్పీ దరావత్ జానకి పిలుపు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) డిసెంబర్ 21న జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్‌ను జిల్లా ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి గురు వారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు, అనవసర న్యాయపోరాటాలకు ముగింపు పలికేందుకు లోక్-అదాలత్ ఒక ఉత్తమ వేదికగా ఉంటుందని పేర్కొన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని, పరస్పర సమ్మతితో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్టేనని స్పష్టం చేశారు. ఈ నెల 21 (ఆదివారం) జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి రాజీకి అర్హమైన అన్ని కేసుల్లో ఇరు



వర్గాల సమ్మతితో రాజీ కుదిరేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓలు, కోర్ట్ డ్యూటీ అధికారులకు ఎస్పీ సూచించారు.

అదేవిధంగా సైబర్ నేరాల విషయంలో బాధితులు మోసగాళ్ల చేతిలో కోల్పోయిన డబ్బులు వీలైనంత త్వరగా వారికి అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రూ.25,000 కంటే తక్కువ మొత్తం కోల్పోయిన కేసుల్లో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి, ఎఫ్ఐఆర్ నమోదు అవసరం లేకుండానే రీఫండ్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

జాతీయ మెగా లోక్-అదాలత్ విజయవంతం కావాలంటే అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసుల్లో ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, సాధ్యమైనంత ఎక్కువ కేసులు రాజీ పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు.

## మూడు విడతల గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి

### - పటిష్ట భద్రత, పోలీస్ సమన్వయంతో సజావుగా నిర్వహణ : జిల్లా ఎస్పీ దరావత్ జానకి

మహబూబ్‌నగర్ డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు



విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ దరావత్. జానకి తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా మొత్తం 1249 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వర్తించినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా తోడ్పడిన జిల్లావాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్నికల కోడ్ అమలులో కఠిన చర్యలు : ఎన్నికల కోడ్ అమలులో భాగంగా చేపట్టిన తనిఖీలు, నిఘా చర్యలలో రూ.11,08,250 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా రూ.6,93,858 విలువగల మద్యం కేసులకు సంబంధించి 81 ఎక్సైజ్ కేసులు నమోదు చేసి, 1050.23 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే రూ.7,200 విలువగల ఉచితాల పంపిణీకి సంబంధించిన ఒక కేసు, మూడు ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కేసులు, నాలుగు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా 70 నాఖాబందీ ఆపరేషన్లు నిర్వహించి, 37 ఆయుధాల డిపాజిట్, 640 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లావ్యాప్తంగా మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించినట్లు జిల్లా ఎస్పీ జానకి స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి 22వ మహా పడిపూజ

### - గురుస్వాములు శంభులింగం మహేందర్‌నాథ్

దామరగిద్ద డిసెంబర్ 18(ప్రజాజ్యోతి): దామరగిద్ద మండల కేంద్రంలోని అంబా భవాని గుడి ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి 22వ మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో



అంగరంగ వైభవంగా సాగింది. ఉదయం నుంచే గుడి ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగగా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సన్నిధాన గురుస్వాములు మహేందర్‌నాథ్ శంభులింగం ఆధ్వర్యంలో పూర్ణాపుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బసవేశ్వర గుడి సమీపం నుంచి ప్రారంభమైన కలశ ఊరేగింపు సంప్రదాయ వాయిద్యాలు భజనలు స్వామి శరణం ఘోషల మధ్య పురవీధుల గుండా సాగింది. ఊరేగింపు సమయంలో మహిళలు నిండు కడవలతో ముందుకు వచ్చి అయ్యప్ప స్వామివారి పాదాలకు జలాభిషేకం చేసి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం కలశాన్ని పూజామంటపానికి చేర్చి విశేష పూజలు కొనసాగించారు. స్వామివారికి పవిత్ర జలాలతో పంచామృతాభిషేకం గంధ



కుంకుమ పుష్పార్చన వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పదునెడు అంబడ్లు వెలిగించి మంగళహారతులతో స్వామివారికి నైవేద్యం సమర్పించగా భక్తులు స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష అయ్యప్ప తత్వంపై గురుస్వాములు ప్రవచనలు చేసి భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కనకాభిషేకాన్ని మద్దూరు మండలానికి చెందిన వినోద్ కుమార్ గౌడ్ (కన్నె స్వామి) రూ.33 వేల రూపాయలకు వేలంపాటలో గెలుచుకున్నారు. అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చిన గురుస్వాములు అయ్యప్పలు భక్తులకు స్వామివారి అన్నప్రసాదాన్ని దాత హెూమ్ సాయి ఎలక్ట్రికల్స్ (బొంబాయి సెట్) వన్నడి వెంకటప్ప కుటుంబ సభ్యులు భక్తిపూర్వకంగా అందజేశారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో అప్పి గురుస్వామి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవా సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య గురుస్వామి మద్దూరు మహేష్ గురుస్వామి గురుమిట్కల్ బుగ్గప్ప గురుస్వామి మొదేల్ గురుస్వాములు పాల్గొని పూజల్లో విశేషంగా భాగస్వాములయ్యారు. ఇట్టి కార్యక్రమంలో దామరగిద్ద సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్పతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు యువకులు అయ్యప్ప మాలధారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఖ

## ఫారిన్ కంపెనీలకు పెద్ద మొత్తంలో అవకాశం

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 18: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎల్ఐసి బ్రాంచ్ విషయంలో ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి.రంగారావు మాట్లాడుతూ..ఎఫ్డిఐ 100% ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 నుండి 100 శాతానికి పెంచడం వలన ఫారిన్ కంపెనీ లకి పెద్ద మొత్తంలో అవకాశం యాక్సెస్ లభిస్తుంది తప్ప దేశీయ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఎలాంటి లాభం ఉండదు. ఇప్పుడున్న 74% ఎఫ్‌డీఐ పరిమితి దాదాపు ఏ ఒక్క ప్రైవేట్ కంపెనీ కూడా పూర్తిగావినియోగించుకోలేదు. 25 ప్రైవేట్ కంపెనీలలో కలిపి ఇప్పటి వరకు కేవలం 32% మాత్రమే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సగటున ఉన్నట్లుగా ప్రభుత్వ లెక్కలు ఉన్నవి. ఇప్పుడు ఈ ఎఫ్‌డీఐల పరిమితి 100 శాతానికి పెంచడం ద్వారా మొదటి ప్రమాదం స్వదేశీ కంపెనీలు విదేశీ కంపెనీలకు తమ వాటా మొత్తాన్ని అమ్ముకొని ధారాదత్తమైపోయే ప్రమాదం ఉన్నది.




రెండవది ఏర్పడబోయే కొత్త ప్రైవేట్ కంపెనీలన్నీ వందశాతం విదేశీ పెట్టుబడితో ఏర్పాటయ్యి, సదరు విదేశీ కంపెనీల ప్రాబల్యం భారత ఇన్సూరెన్స్ మార్కెట్ పై పెరుగనున్నది. ఇక మూడోది భారతదేశ ప్రజల పొదుపుపై విదేశీ కంపెనీల ఆధిపత్యం మరింత పెరుగనున్నది. దేశీయ కంపెనీలు గానీ, లేదా ప్రజానీకంగానీ ఈ పెంపును కోరుకోలేదు. కేవలం విదేశీ పెట్టుబడికి తలొగ్గి కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది. అంతర్జాతీయ పెట్టుబడి అజమాయిషీ మన దేశంపై ప్రబలంగా ఉన్నది అనడానినిక్ ఇది ఇదర్శనం. ఈ ఎఫ్‌డిఐ పెంపు ద్వారా సబ్కా బీమా సాధించడమనే స్లోగన్ అర్థరహితం. అందరికీ 1947 నాటికి బీమా సౌకర్యాన్ని అందివ్వాలంటే ప్రజల చేతిలో కొనుగోలు శక్తి పెరగాలి తప్పా,విదేశీ కంపెనీలొచ్చి పాలసీలను అమ్మడానికి ప్రయత్నిస్తే జరగదు. పైగా పట్టణ వ్యాపారమంతా విదేశీ కంపెనీల దారదత్తమయ్యే ప్రమాదముంది అని రంగారావు తెలియచేశారు.

ఇట్టి కార్యక్రమంలో ఆఫీసర్ దివాకర్ జాన్ సుందర్,భాస్కర్, ఎంప్లాయిస్ రంగయ్య, ఉదయ్,రాఘవేంద్ర మల్లికార్జున,సురేందర్ శెట్టి మరియు ఏజెంట్ మిత్రులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ సర్పంచులు

అడ్డాకుల డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి ) బుధవారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన అభ్యర్థులు గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అన్న



సాగర్ గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అన్నసాగర్, రావులపల్లి, కొత్తూరు,శేర్పల్లి, మదిగట్ల, లంబడికుంట తండా, గుడిబండ, పొన్నకల్, తిమ్మాపూర్, దాసరిపల్లి, గోపన్ పల్లి, సుంకరోనీపల్లి, జానంపేట, చక్రాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యులను ఆల వెంకటేశ్వర రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంచాలకట్ట ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కైవాసం

కొల్లాపూర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి పట్టణ కేంద్రంలో మంత్రి కార్యాలయం ఆవరణలో మంచాలకట్ట గ్రామంలో ఆరవ వార్డు టిఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థి మెంబర్గా గెలిచిన సంగనముని శివుడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాళ్ళ శివుడు తీర్థం పుచ్చుకున్నారు. మంచాలకట్ట గ్రామ



అభివృద్ధి కొరకై వార్డులో పనుల అభివృద్ధికి గ్రామ అభివృద్ధి కొరకు పార్టీలో వెళ్లాను అని6. వ వార్డ్ మెంబర్ శివుడు వివరించారు. మంచాల కట్టా గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు 5 కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లు ఆరు అందులో ఉప సర్పంచ్ పదవి పోరం కొరకు టిఆర్ఎస్ పార్టీ ఆరవ వార్డు మెంబర్ గా నిలబడి గెలిచిన శివుడిని కాంగ్రెస్ పార్టీ తీర్థం మంత్రి జూపల్లి ఇచ్చారు. రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మంచాలకట్ట 6 వ వార్డ్ టిఆర్ఎస్ వార్డ్ మెంబర్ సంగనమని శివుడు. మంచాలకట్ట ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నది. కార్యక్రమంలో మంచాల కట్ట గ్రామ నాయకులు పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా కొంతం కొమురమ్మ

### ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నిక.. చివరికి కాంగ్రెస్‌కే పట్టం



ధర్మసాగర్, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) : ధర్మసాగర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఉత్కంఠభరి తంగా సాగింది. పోటాపోటీగా జరిగిన ఈ ఎన్నికలో చివరికి కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థిని కొంతం కొమురమ్మ విజయం సాధించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ఉత్కంఠతో కొనసా గగా, కొమురమ్మకు 9 మంది వార్డు సభ్యులు సపోర్టు తో ఆధిక్యం లభించింది. దీంతో ఉప సర్పంచ్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. విజయం అనంతరం కాంగ్రెస్ శ్రేణులు శ్రీలక్ష్మి- భూ లక్ష్మి వద్ద కొబ్బరికాయ కొట్టి మొక్కుచెల్లించారు. పార్టీ నాయకు రాలు కొమురమ్మను అభినందిస్తూ, గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ ఫలితంతో ధర్మసాగర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం మరింత బలపడినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నిరసన ర్యాలీ

### హనుమకొండలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు






హనుమకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో గురువారం హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు ఈ ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్ష గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రాజాలీ, మామిండ్ల రాజు, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంకుష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, పులి అనిల్, బిసి సెల్ చైర్మన్ విక్రమ్,గుంటి స్వప్న,సమత,నసీం జా మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ కళాశాలలో రోడ్డు భద్రతా కార్యక్రమం





హనుమకొండ, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) : హనుమకొండలో కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), గురువారం రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా చర్యలపై పోస్టర్ ప్రదర్శనతో పాటు రోడ్డు భద్రతా ఎక్స్‌పోను విజయవం తంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని, తమ ప్రదర్శనల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, బాధ్య తాయుతమైన దృక్పథాన్ని ప్రదర్శించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సృజనాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఎన్‌సీసీ, లిటరరీ క్లబ్‌ల సహకారంతో నిర్వహించారు. ఇది కళాశాల సమన్వయం, సామాజిక బాధ్యత పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గౌరవనీయులు ప్రొఫెసర్ జి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థుల సృజనాత్మకతను, నిబద్ధతను ప్రశంసించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు చేసిన ప్రయత్నాలు అభినంద నీయమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులకు నిరంతరం ప్రోత్సాహం అందించిన ప్రిన్సిపాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను

### - సర్పంచ్ పురుషోత్తం సునీత శ్రీనివాస్



మహాముత్తారం,డిసెంబర్ 18. ప్రజాజ్యోతి : మండలంలోని ములుగుపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పురుషోత్తం సునీత శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలోని ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరించడానికి ముందు ఉంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఊకల్లు గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపింపజేస్తా

### - గ్రామ సర్పంచ్ బానోతు లాలి హరి సింగ్



రాయపర్తి డిసెంబర్ 18 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని ఊకల్లు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బానోతు లాలి హరి సింగ్ అన్నారు. గురువారం మండలంలోని ఊకలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు భారీ మెజార్టీ ఇచ్చి గ్రామ సర్పంచిగా ఎన్నుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఊకళ్ళు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తాననిఅన్నారు .త్రాగునీరు ,పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, రహదారుల నిర్మాణం, ప్రజా సంక్షేమం పట్ల కంకణ బద్ధురాలుగా ఉంటానని అన్నారు. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాల అమలు చేసి చూపిస్తానని, పేద ధనిక బేధం భావం చూపియ్యనని అన్నారు. తనకు అవకాశం కల్పించిన ప్రజలందరికీ ఎల్లవేళలా కృతజ్ఞులమై ఉంటానని తన శక్తి మేరకు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు దక్కని గౌరవం

- అమర్యాదగా ప్రవర్తిస్తున్న నిర్వహకులు, వ్యవసాయ అధికారులు
- యూరియా ఇచ్చే సమయంలో సైతం ఇదే తంతు
- పక్కదారి పడుతున్న యూరియా?



ధర్మసాగర్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి) : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు భరోసా కల్పించాల్సినవిగా ఉండాల్సి ఉన్నా, వాస్తవ పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతుల పట్ల నిర్వాహకులు అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల గ్రామంమ లోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంది. కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చిన తమకు కనీస గౌరవం కూడా లభించడం లేదని రైతులు వాపోతున్నారు. ఉనికిచెర్ల రైతు మాట్లాడుతూ వరిధాన్యం తూకం వేసి మిల్లుకు తీసుకెల్లి 20రోజులు అవుతున్నా ట్రక్ షీట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పెట్టుబడికి డబ్బుల్లేవు ఎందుకిలా చేస్తున్నారని నిర్వాహకులను ప్రశ్నించగా అలాగే లేట్ అవుతుంది ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో ఎవరూ ఏం చేయలేరని అంటూ అమర్యాదగా మాట్లాడుతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. రైతు ఆవేదన పత్రికలో ప్రచురిస్తే పత్రికలో వచ్చినా మాకేం కాదు అని అంటూ ఇంకా నిర్లక్షం చేస్తున్నారని రైతు వాపోయాడు. ఇట్టి సమస్యను మండల వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి తన దృష్టికి తీసుకెల్లగా నిన్ను పేపర్‌కు ఎవడు ఇవ్వమన్నాడు అంటూ వ్యవసాయ అధికారి రైతుపై విరుచుకుపడ్డాడని రైతు తన బాధను చెప్పుకొచ్చాడు. ఇలా అధికారులు సైతం నిర్వాహకులకే వత్తాసు పలుకుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**యూరియా ఇచ్చే సమయంలో సైతం ఇదే తంతు :** ధర్మసాగర్ పిఏసిఎస్ యూరియా పంపిణీ సమయంలోనూ ఇదే వ్యక్తి రైతులకు సరైన సమాచారం ఇవ్వకపోవడం, ప్రశ్నలు అడిగితే దురుసుగా మాట్లాడటం అలవాటుగా మారింది. ఇతని ప్రవర్తన వలన యూరియా పంపిణీ సమయంలో గొడవలు కూడా జరిగాయి. విషయాన్ని అప్పుడు సైతం వ్యవసాయ అధికారికి తెలియజేస్తే పట్టించుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులు కేంద్రాల నిర్వహణపై పర్యవేక్షణ పెంచి, రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించే వారిపై, పట్టింపులేకుండా మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మండలకేంద్రలలో మేజర్ గ్రామపంచాయతీలలో విజయం సాధించిన పార్టీగా బిఆర్ఎస్ నిలిచింది



నర్సంపేట డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) : నర్సంపేట స్థానిక సంస్థల వార్డు సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించి, విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు నా యొక్క కృతజ్ఞతలు. బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషిచేసి గొప్ప పోరాట స్ఫూర్తిని కనబరిచిన పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు నాయొక్క ధన్యవాదాలు. వార్డుసభ్యులు ఉపసర్పంచ్ సర్పంచ్ స్థానాలలో విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు నాయొక్క శుభాకాంక్షలు.. నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో మేజర్ గ్రామపంచాయతీలతో పాటు అత్యధిక ఓట్లు కలిగిన గ్రామ పంచాయితీలలో బిఆర్ఎస్ పార్టీనీ ఆదరించి ప్రజలు విజయన్నీ అందించారు. నర్సంపేట నియోజకవర్గంలో స్వయంగా ముఖ్యమంత్రి వచ్చి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ మరియు సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేసినప్పటికీ ప్రజలు ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించారు స్వల్ప ఓట్లు 1,3,5,7 తేడాతో చాలాచోట్ల మా అభ్యర్థులు విజయాన్ని కోల్పోయారు, కాంగ్రెస్ పార్టీ అధికారులను, పోలీసులను అడ్డుపెట్టుకొని ఫలితాలను తారుమారు చేసి మా పార్టీ అభ్యర్థుల విజయాన్ని అడ్డుకుంది. అనేకచోట్ల కాంగ్రెస్ పార్టీ అరాచకాలను, గొడవలను సృష్టించి మా అభ్యర్థులను పార్టీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రచారాన్ని నిర్వహించడంతో పాటు అధికారుల అండతో మా అభ్యర్థుల గెలుపును అడ్డుకున్నాడు అత్యధిక ఓట్లు సాధించిన పార్టీగా బిఆర్ఎస్ పార్టీ నిలిచింది ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ పార్టీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పైన అవిశ్రాంతంగా పోరాటం చేసి, ప్రజల పక్షాన నిలబడినందుకు ప్రజలు అందించిన ఈ విజయంతో భవిష్యత్తు పోరాటాలకు మరింత స్ఫూర్తినిచ్చింది. నియోజకవర్గంలోని అత్యధిక ఓట్లు కలిగిన మండల కేంద్రాలు నల్లబెల్లి దుగ్గొండి, ఖానాపురం, చెన్నారావుపేటలో మంచి మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని సాధించింది. నేను శాసన సభ్యుడిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలలో చేసిన అభివృద్ధిని ఆదరించి ఈ విజయాన్ని అందించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయకుండా రెండు సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధిని, గ్రామాలను, తండాలను గాలికి వదిలేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ ఎన్నికల్లో విరోచితంగా పోరాడి విజయతీరాలకు చేరుకొని ఓటమిపాలైన అభ్యర్థులకు నా మనవి ఇదే స్ఫూర్తితో మరింత ధైర్యంతో భవిష్యత్తులో రాబోయే ఎన్నికలను ఎదుర్కొని విజయం సాధించాలని కోరుతున్నాను.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి



రాయపర్తి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని ముద్రబోయిన ఎల్లయ్య అనారోగ్యంతో గురువారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాయపర్తి నూతన గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి హుటాహుటిన వెళ్లి హుటా హుటిన వెళ్లి ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ,మనోధైర్యం అందించారు. అనంతరం అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్, ముద్ర బోయిన వెంకన్న, హుస్సేన్, గౌస్ ఖాన్, దువ్వరాజు, ప్రశాంత్, సోడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పాకాల ఆడిటోరియంను వెంటనే ప్రారంభించాలి

### - బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్



నర్సంపేట డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) : నర్సంపేట పట్టణంలోని ఐదు కోట్ల నిధులతో 90 శాతం పనులు పూర్తి చేసి ఉన్న పాకాల ఆడిటోరియంను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రముఖ వైద్యులు డా:లెక్కల విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కొరకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ మున్సిపల్ మంత్రివర్యులు కేటీ రామారావు సహకారంతో కోట్లాది రూపాయల నిధులను తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా కొన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి మరికొన్ని కార్యక్రమాలకు ఆనాటి మున్సిపాలిటీ పాలక మండలి చేత ప్రణాళిక రచించి తీర్మానాలు చేయడం జరిగింది. టీయుఎఫ్ఐడీసీ ద్వారా 42 కోట్లా నిధులను పట్టణంలోని అన్ని వార్డులలో సమగ్ర అభివృద్ధి కొరకు సిసి రోడ్లు, డ్రైనేజీ, లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించడానికి పార్కు, ఆడిటోరియం, వెజిటేబుల్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్, మేజర్ డ్రైనేజీ,రింగ్ రోడ్డు బస్తీధవకానలు లాంటి, జంక్షన్ల అభివృద్ధి, సెంట్రీ లైటింగ్, లైబ్రరీ, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ కార్యక్రమాల కొరకు నిధులను కేటాయించడం జరిగింది.ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రెండు సంవత్సరాలుగా నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంతో పాటు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులను సక్రమంగా వినియోగించకుండా నిర్లక్ష్యం వహిస్తూ రాజకీయ లబ్ది పొందడానికి ఇష్టానుసారంగా గత మునిసిపాలిటీ చేసిన తీర్మాన పనులను కాకుండా తన సొంత ఏజెన్సీ కోసం కాంట్రాక్టు పనులు చేయించుకోవడంతో పాటు పనులను మారుస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా అదనంగా ఒక్క రూపాయి నిధులను కూడా నర్సంపేట మున్సిపాలిటీకి తీసుకురాలేదు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే పట్టణంలో ఇప్పటివరకు అభివృద్ధి పనులు కొనసాగుతున్నవి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ మరియు అధికారులు కలిసి ఏదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజకీయ లబ్ది కోసం ఐస్టారీతిన పనులను మార్చుకుంటూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ప్రజలు కష్టపడి కట్టిన పన్నులను మున్సిపాలిటీ అభివృద్ధికి వినియోగించకుండా, కమిషన్ల కోసం



వ్యక్తిగతంగా అభివృద్ధి పనులను పంచుకుంటున్నారు.గత రెండు సంవత్సరాలుగా మునిసిపాలిటీలో జరిగిన పనులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారు.

ఇలాగే స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు,మాజీ మండల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్స్, మాజీ ఎంపీటీసీలు,పట్టణ పార్టీ బాధ్యులు, పట్టణ విలీన గ్రామాల ప్రతినిధులు, 30 వార్డుల అధ్యక్షులు, పట్టణ మహిళా నాయకురాలు, మైనార్టీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





నర్సంపేట డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) : నర్సంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతల సహకారంతో అద్భుతమైన అభివృద్ధి చేశారని అంతర్గత రోడ్లకు 30 లక్షల రూపాయలు సీడిఎఫ్ నిధుల నుండి ఇస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా అయ్యప్పస్వామి దేవాలయానికి సింహద్వారం సొంత ఖర్చులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ సింగరికొండ మాధవ శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్టేట్ ఆఫీసర్‌ని కలిసిన ఓసీ 2 భూ నిర్వాసితులు



భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 18 : గురువారం రోజున భూపాలపల్లి సింగరేణి ఓసీ 2 భూ నిర్వాసితులు, మణుగూరు నుండి బదిలీపై భూపాలపల్లి సింగరేణి ఏరియాకు వచ్చిన ఎస్టేట్ ఆఫీసర్ జి రాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు బుర్ర రమేష్ గౌడ్, బుర్ర మనోజ్ గౌడ్, బుర్ర సాయి, సెగ్గం శంకర్, ఇస్లావత్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరస్వామికి పితృ యోగం



చిట్యాల(ప్రజా జ్యోతి) డిసెంబర్ 18 : బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వీరస్వామి తండ్రి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందాడు గురువారం మృతదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ ఆయన వెంట మాజీ ఎంపీటీసీ 2 దబ్బేట అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధరి రవీందర్ 7వ వార్డు సభ్యులు అల్లం అనూష రాజు బండి రాజు సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా ఎన్నికైన హసీనాబాన్ అక్బర్ ఖాన్‌ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్




భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన హసీనా భాను అక్బర్ ఖాన్‌ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ వారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు లింగాల సాగర్, లింగాల నవీన్, చింతకుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాయమవుతున్న పాత జ్ఞాపకాలు

## కనుమరుగవుతున్న రచ్చబండ ముచ్చట్లు

### స్మార్ట్ ఫోన్ల మాయలో పడి మనుషుల మధ్య తగ్గుతున్న బంధాలు

### పల్లెటూళ్లలోనూ మారుతున్న జీవనచిత్రం



**ఒకప్పుడు పల్లెటూరు అంటే ప్రేమానురాగా లకు నిలయం ఉండేది ఉదయం లేవగానే పలకరింపులు సాయంత్రం అయితే రచ్చబండ దగ్గర ఊరి ముచ్చట్లు అనేకంలో కనిపించేవి కానీ ఇప్పుడు ఇవన్నీ ఒక అద్భుతమైన అనుభూతిని ఇచ్చే జ్ఞాపకాలుగా మారాయి,సాంకేతికత పెరిగిన కొద్దీ మనుషుల మధ్య దూరం పెరుగుతోంది, పల్లెల్లో కూడా వింత పరిస్థితి కనిపిస్తోంది,**

**గతంలో సెలవు వచ్చిందంటే పిల్లలందరూ చెరువుల దగ్గర,చెట్ల కింద ఆటపాటలతో గడిపేవారు,గిల్లీ దండ,దాగుడు మూతలు, కబడ్డీ వంటి ఆటలతో పల్లె వీధులు సందడిగా ఉండేవి.కానీ నేడు సీన్ మారింది,చిన్న పిల్లల దగ్గర నుండి ముసలి వారి వరకు అందరూ స్మార్ట్ ఫోన్లకే పరిమితమవుతున్నారు,వీడియో గేమ్స్, సోషల్ మీడియా వ్యామోహంలో పడి శారీరక శ్రమకు దూరమవుతున్నారు,**

**నాగార్జునసాగర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**

**రచ్చబండలు వెలవెల..**

ఊరి బాగుగోగులు చర్చించుకునే రచ్చబండలు నేడు వెలవెలబోతున్నాయి ముసలి ముతక కూర్చుని కబుర్లు చెప్పుకునే చోట ఇప్పుడు నిశ్శబ్దం రాజ్యమేలు తోంది,ఎవరింట్లో వారు టీవీలకు, మొబైళ్లకు అతుక్కుపోవడంతో సామాజిక సంబంధాలు బలహీనపడుతున్నాయి,పక్క ఇంట్లో ఏం జరుగుతుందో కూడా పట్టించుకో నంత బిజీగా మారిపోతున్న వైనం, మనుషుల మధ్య పెరగాల్సిన మమకారం అభివృద్ధి అంటే కేవలం భవనాలు,రోడ్లు మాత్రమే కాదు,మనుషుల మధ్య ఉండే అనుబంధం కూడా.పాత తరం నాటి ఆత్మీయతలు మళ్ళీ చిగురించాలి, సాంకేతికతను వాడుకుంటూనే,తోటి మనుషులతో సమయం గడపడం అలవాటు చేసుకోవాలి.అప్పుడే మన సంస్కృతి,పల్లెతనం భావి తరాలకు అందుతాయి,మనిషి తన మూలాలను మర్చిపోకూడదు.ఫోన్ లో ఉండే ప్రపంచం కంటే,ఎదురుగా ఉన్న మనుషుల ప్రపంచం ఎంతో గొప్పదని గుర్తించాలి,పాత జ్ఞాపకాలు మనమందరం గుర్తించి కొత్త తరాన్ని ఆరోగ్యకరమైన బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

## ముస్తాబవుతున్న గ్రామపంచాయతీ భవనాలు

**నాంపల్లి,డిసెంబర్,18(ప్రజాజ్యోతి):** ఈ నెల మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన



గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి ఈనెల 22న ప్రమాణస్వీకారం ఉన్నందున ముస్తాబవుతున్న గ్రామపంచాయతీ భవనాలు. మండలంలో నూతనంగా 32 గ్రామపంచాయతీ సర్పంచులు ఆయా గ్రామాలలో వెలవెల బోసిపోతున్న భవనాలకు నూతన సర్పంచులు రంగులు వేయిస్తున్నారు. మండల పరిధిలోని నాంపల్లి, తుమ్మలపల్లి లో గ్రామపంచాయతీ భవనాలకు రంగులు వేశారు. కొత్త రంగులతో మండలంలోని గ్రామపంచాయతీ భవనాలు మెరిసిపోతున్నాయి. గ్రామాల స్థాయిలో నూతన సర్పంచుల పరిపాలన కొనసాగనుంది.

## నూతన పంచాయతీలో కొత్త సర్పంచిగా అనిత

### అనాజీపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఘనవిజయం

### చిన్నవయసులో పెద్ద పదవి

**చింతపల్లి డిసెంబర్ 18(ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలం అనాజీపురం గ్రామం నూతన గ్రామపంచాయతీ కావడంతో ఓటర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది.ఇంతకుముందు



హైామంతలపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలో ఉండటంతో అభివృద్ధికి సైతం నోచుకోలేదంటు గ్రామస్తులు తెలిపారు.ఇప్పుడు నూతన పంచాయతీ అవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే వ్యక్తి కావాలని ఏరికోరి గెలిపించుకున్నారు.గ్రామ అభివృద్ధి కోసం పిజి చదివిన విద్యావంతురాలిని ఎన్నుకోవడం సబాబే అంటూ హితబుపలుకుతున్నారు. అయితే సర్పంచి అనిత భర్త బుషిపాక మొగులయ్య విద్యార్థి సంఘాలల్లో నాయకత్వం వహిస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే వాడు.ఇలా విద్యార్థి దశనుండే సమస్యలపై నిత్యం అధికారులను,ప్రభుత్వాలను ప్రశ్నించే వ్యక్తిగా ఎదిగాడు.అలా బిఎస్పి పార్టీలో వివిధ హెూదాలో పనిచేస్తూ మండల కమిటీలో ఎన్నికయ్యారు.అనాజీపుర గ్రామం నూతన పంచాయతీ కావడం స్థానిక ఎన్నికలు రావడం మొగులయ్యకు కలిసొచ్చిందనే చెప్పాలి.బీఎస్పీ పార్టీలో పనిచేస్తున్న మొగులయ్య మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.స్థానిక ఎన్నికల్లో అనాజీపురం ఎస్సి రిజర్వేషన్ కావడంతో మొగులయ్య సతీమణి అనిత చిన్న వయసులో(23)ని బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు.అన్నివిధాలుగా ఆలోసించి గ్రామ ప్రజలు బుషిపాక అనిత మొగులయ్యను 41 ఓట్ల మెజారిటీతో గెలిపించారు.తమ గెలుపు సహకరించిన గ్రామపజలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల నమ్మకాన్ని వమ్ముకాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కారిస్తానని తెలిపారు.

## గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ ధర్మయ్య కు ఘన సన్మానం

**నార్కట్ పల్లి, డిసెంబర్ 18( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండల ప్రథమ చికిత్స అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో చిరుమర్తి ధర్మయ్య రెండవసారి సర్పంచ్ అయిన సందర్భంగా మండల అసోసియేషన్, మండల మెడికల్ అసోసియేషన్ చురుమర్తి ధర్మయ్యను గురువారంనల్గొండ జిల్లా గౌరవాధ్యక్షుడు పాల్వాయి భాస్కరరావు, మెడికల్ షాపు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గర్దాస్ వెంకటేశ్వర్లు తో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ధర్మయ్య ప్రథమ చికిత్స అసోసియేషన్ ఉద్దేశించి మాట్లాడుతూ..మండల ఆర్ఎంపి భవన నిర్మాణానికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు. ఆర్ఎంపీలకు ఎలాంటి సహాయమైనా చేయడానికి నేను ముందు ఉంటానని ఆయన అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేనున్నానని తెలియజేస్తే చాలు ప్రతి ఒక్కరికి సహకారం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి యూసుఫ్. మిరియాల నగేష్, కొంపెల్లి కృష్ణమూర్తి, మార్క నారాయణ, ఎల్లా చారి, కోట నరేష్, షరాబు శీను, గంజి శ్రీనివాసులు, ఉపేంద్ర చారి, కొంపెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ భరోసా

### వివాహానికి రూ. 10వేల ఆర్థిక సాయం

**అనంతగిరి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** లింగా కోటమ్మ రాఘవరెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన లింగా రాఘవరెడ్డి ఫౌండేషన్ గ్రామీణ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని ఫౌండేషన్ చైర్మన్ లింగా రాఘవరెడ్డి అలియాస్ రాజేశ్వరరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని మొగలాయి కోట గ్రామానికి చెందిన నెమ్మది జక్కయ్య రమణ దంపతుల కుమార్తె వివాహ ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ తరఫున రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కొరవడిన చోట్ల లింగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి సదుపాయం కల్పించామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఫౌండేషన్ ద్వారా గ్రామంలో ప్రతి నూతన వధూవరులకు వస్త్రాలు అందిస్తున్నామని,అదేవిధంగా ప్రమాదశాత్తు మరణిస్తే 5వేలు చెల్లిస్తున్నామన్నారు.ఇదే కాకుండా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఉపసర్పంచ్ ఎన్నిక

**గుండాల, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన వార్డు సభ్యుడు మల్లెపాక నరేష్ ను ఏకగ్రీవంగా ఉపసర్పంచ్‌గా ఎన్నిక చేశారు.గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల సమక్షంలో



నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో ఆయనను ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీఓ సలీం మాట్లాడుతూ,నిబంధనల ప్రకారం ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించి నూతనంగా ఎన్నికైన మల్లెపాక నరేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాళి పద్మ



వెంకన్న, ఎన్నికల అధికారి యాకూబ్, గ్రామ సెక్రటరీ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే వార్డు సభ్యులు బెంజరి లలిత,జోగు కిష్టయ్య,శివరాత్రి లలిత,పాచిల్ల శ్రీను,మలిపెద్ది సుమతి,మల్లెపాక రేణుక,మాటూరి శేఖర్,పాలడుగు పోచమ్మ,చిలుకూరి మురళీమోహన్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ఎం.ఏ. రహీం,గుండాల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నేషనల్ వాలీబాల్ జట్టుకు సెలెక్ట్ అయిన దేవులపల్లి భార్గవ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 18,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ కు చెందిన యువకుడు దేవులపల్లి భార్గవ్ 72వ సీనియర్ నేషనల్ వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈనెల 21 నుండి జనవరి ఒకటో తారీకు వరకు



మేడ్చల్ లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ క్యాంపులో శిక్షణ అనంతరం జనవరి 4 నుండి 14 వరకు ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జరిగే పోటీలలో జాతీయ జట్టులో ఆడనున్నారు. త్రిపురారం మండలం ముకుందాపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలోనే వాలీబాల్ క్రీడల పట్ల ఆసక్తితో మెలకువలు నేర్చుకున్న భార్గవ్ చదువుల కోసం మిర్యాలగూడకు కుటుంబం మకాం మార్చారు. నాగార్జున డిగ్రీ కాలేజీలో చదువును పూర్తి చేసి ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఒకవైపు చదువు మరోవైపు వాలీబాల్ క్రీడల పట్ల మక్కువతో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ వాలీబాల్ ప్లేయర్, కోచ్ అశోక్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకొని పలు పోటీలలో పాల్గొని తన ప్రతిభతో జాతీయ జట్టులో స్థానం సంపాదించాడు. జాతీయ జట్టుకు ఎంపికైన భార్గవ్ ను అశోక్ తదితరులు అభినందించారు. ప్రతిభతో ముందు ముందు ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## చింత మారయ్యకు నివాళులు

**నార్కట్ పల్లి, డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని జువ్వి గూడెం గ్రామ సర్పంచ్ చింత అనిల్ పెదనాన్న అకాల అకాల మరణంతో మృతి చెందగా ఆయన భౌతిక కాయానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య పరామర్శించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరకంటి జాన్ రెడ్డి, వార్డు మెంబర్ అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, సాయి రెడ్డి, కోనేటి వెంకన్న, పులిగిల్ల రవి, చింత నరసింహా, చింత జాని పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

### సీనియర్ సిటిజన్స్ కి సత్వర న్యాయం అందించేందుకు కృషి

### జిల్లా 5వ అదనపు జడ్జి కె వి చంద్రశేఖర్

**మిర్యాలగూడ, డిసెంబర్ 18,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను జిల్లా 5వ అడిషనల్, సెషన్స్ జడ్జి, లీగల్ సర్వీసెస్ కమిటీ ఎక్స్ అఫిషియో చైర్మన్ కె.వి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సంద






ర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజనులకు సంబంధించిన వివిధ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు, సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సీనియర్ సిటిజన్స్ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్లు మేక కుమార్ రెడ్డి, కొంక వెంకన్న, ప్యానెల్ లీగల్ వాలంటీర్ దైద సైదులు, డి ఏ ఓ శ్రీనివాస శర్మ, సబ్ కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం

**నార్కట్ పల్లి, డిసెంబర్18 ( ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మానుపాటి రమేష్ అనారోగ్య కారణంతో మృతి చెందగా 2004- 2005 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 82,500, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, నడిగోటి శ్రీనివాస్, గోపగోని పాపయ్య, దాసరి గోవర్ధన్, దేవా శిల్ప, సోమనబోయిన శ్రీశైలం, కోమటిరెడ్డి జలంధర్ రెడ్డి, ఎడ్ల అరవింద్ రెడ్డి, చిరుమర్తి శంకర్, ఎంపల్ల శేఖర్, వంగాల సుమలత, 50 కేజీల బియ్యం దాత మైల గోపాల్ కల్లూరు శంకర్, కోమటిరెడ్డి గీత, చిరుమర్తి లింగస్వామి, మహిళ నరసింహ, సుమతి, చెరుకుపల్లి రాణి, మున్వర్ పాషా, పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరు తొలగింపు దుర్మార్గం

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 18 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై విమర్శల వెల్లువ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పథకం(ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. గ్రామీణ పేదలకు ఉపాధి, ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రారంభించిన ఈ పథకానికి గాంధీజీ పేరు జత కావడం భారత ప్రజాస్వామ్యానికి గర్వకారణమని రాజకీయ, సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి.గ్రామీణ ఉపాధికి అండగా నిలిచిన ఈ పథకం ద్వారా కోట్లాది నిరుపేద కుటుంబాలు జీవనాధారం పొందుతున్నాయి. అలాంటి కీలక పథకం నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం వెనుక రాజకీయ దురుద్దేశమే ఉందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. గాంధీజీ భావజాలాన్ని, ఆయన సేవలను మరిచిపోయేలా చేయడమే లక్ష్యంగా కేంద్రం అడుగులు వేస్తోందని కాంగ్రెస్ సహా విపక్షాలు మండిపడుతున్నాయి.గాంధీజీ పేరు ఈ పథకానికి కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాకుండా గ్రామీణ భారతానికి నైతిక బలంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగిస్తే ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని, దేశ చరిత్రను వక్రీకరించినట్లవుతుందని సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, గాంధీజీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# తలక్రిందులైన అంచనాలు - తప్పని పరాజయాలు

మోర్తాడ్ డిసెంబర్ 18(ప్రజా జ్యోతి) గ్రామ పంచాయతీ ఎన్నికలలో అంచనాలు తలకిందులు కావడంతో పరాజయాలు తప్పలేదు. సర్పంచ్ పదవి ఆశలు పెంచుకొని మూడు సంవత్సరాలుగా ప్రయత్నాలు చేసుకుంటూ వస్తున్న పలువురు విజయాలు అందుకోలేక పోయారు. ప్రభుత్వం ఆరు మాసాల క్రితం ఎన్నికలన్న సమయంలోనే పావులు కదుపడం ప్రారంభం చేసారు. ఒక్కసారిగా ఆ సమయంలో ఎన్నికలు వాయిదా పడటం మిత్రమ ఆలోచనలకు దారి తీసింది. అప్పుడే ఎన్నికలు జరిగి వుంటే మొదటి ఊపులోనే గెలిచేవారిమని కొందరి భావన వుంటే సమయం దొరికింది కాబట్టి మారింత ప్రచారం చేసుకొని ప్రజలకు చేరువ కావచ్చన్న అభిప్రాయం కొందరిలో కనిపించింది. ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో అభ్యర్థుల్లో ఉత్సాహం కనిపించింది. మొదట అనుకున్న అభ్యర్థులు రంగంలో సిద్ధమయినప్పటికిని కొత్త అభ్యర్థులు ఒక్కసారిగా రంగంలోకి దిగి ఆశవాహుల ప్రణాళికలకు ఊహించని షాక్ ఇచ్చారు. ఈసారి చాలా మంది పాత సర్పంచ్ లే పోటీ లో దిగారు. కొన్ని గ్రామాల్లో అందరు కొత్తవారే రంగంలో పోటీ చేసినప్పటికిని పోటీ మాత్రం విశ్లేషకుల అంచనాలను మించిపోయింది. ప్రధానంగా మండల కేంద్రాలలో ప్రచారం ఖర్చు కూడ అంచనాలకు మించే. పార్టీ ల ప్రమేయం లేకున్నప్పటికిని నాయకులు ఈ ఎన్నికలను ప్రతిష్టగానే తీసుకున్నారు. కొన్ని గ్రామాలలో పోటీ చేయడానికి ఇష్టపడ్డ నేతలు ఈ సారి తమకు అవకాశం ఇవ్వాలని కోరడం నాయకులు సర్వే చేసి వద్దని అనడం దాంతో సదరు ఆశవాహులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో దిగడం జరిగి పోయింది. మైనారిటీ అభ్యర్థులు కూడ చివరి క్షణాలలో పోటీ లో దిగారు. ఇలాంటి పరిస్థితులలో గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల్లో అభ్యర్థులు ప్రచారం చేసుకున్నారు. తాయిలాలు కూడ జోరుగానే చేతులు మారాయనడంలో సందేహం లేదు. మందు పొట్టలకు కూడ గిరాకి బాగా జరిగిందని చెప్పవచ్చు. విందులకైతే కోరువా లేదు. కార్యకర్తలకు అభిమానుల కొలహాలానికి అవధులు లేకుండా పోయాయి. ఎవరి అంచనాలు బట్టి వారు ప్రచారం చేసుకున్నారు. గెలుపు పై ఎవరి లెక్కలు వారివే. రెండు రోజుల ముందు ప్రచారం ముగిసిన ఇంటింటికి వెళ్లడం ఓట్లను అభ్యర్థించడం అన్ని రకాల ప్రయత్నం చేయడం జరిగింది. పోలింగ్ రోజున కూడ చాలా గ్రామాలలో అభ్యర్థులు వారి అనుచరులను పురమాయించి ఆటో లు వాహనాల్లో ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించిన దృశ్యాలు కనిపించాయి. వచ్చిన వారందరు తమకే ఓట్లు వేశారని లెక్కలు వేసుకొని కౌంటింగ్ కు వెళ్లారు. బాక్స్ లు ఓపెన్ చేసి లెక్కలు ప్రారంభం అయితే గాని అసలు విషయం తెలియరాలేదు. వార్డు సభ్యులు నుండి సర్పంచ్ పదవుల వరకు అదే పరిస్థితి. ఊహించని పరిస్థితులు ఏర్పడటం అభ్యర్థులకు సైతం ఆశ్చర్యం వేసినట్లు అనుచరులు అంటున్నారు. గెలుపు తేడాలు స్వల్పంగానే ఉంటాయని చాలా గ్రామాల్లో అభ్యర్థులు అంచనాలు వేసుకున్నారు. ప్రజలలో కూడ ఇదే అంచనా. రెండంకెల సంఖ్యనె తేడా ఉండవచ్చని దాదాపు అందరు భావించారు. వార్డు సభ్యుల విషయంలో ఒకే రౌండ్ ఏర్పాటు చేయడంతో ఆ ఫలితాలు వెంటనే వచ్చాయి. అందులో గెలుపు తేడా ఎక్కువ అన్న విషయం ముందే స్పష్టంగా తెలిసిపోయింది. ప్యానల్ గా పోటీ చేసిన గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులకు ఆ విషయంలో ముందుగానే అంచనాలు వేసుకున్నారు. సర్పంచ్ అభ్యర్థుల విషయంలో మాత్రం అధికారులు రౌండ్ ల వారిగా లెక్కింపు జరిపారు. మొదటి రౌండ్ ప్రారంభం లోనే ఓట్లు ఒకవైపే పడుతుండటం చూసిన పలువురు మొదటి రౌండ్ ముగిసిన వెంటనే బయటకు వెళ్లేందుకు సిద్ధమైన అధికారులు వారికున్న ఆదేశాలసారం ఎవరిని బయటకు పంపలేదని చెప్పారు. ఉప సర్పంచ్ ఎన్నికల ఉండటంతో వార్డు సభ్యులను బయటకు పంపవద్దన్న ఆదేశాలతో గెలిచిన వారిని గెలిచినట్లు పోలీస్ వారి పరిధిలో ఉంచేవారు. వార్డు సభ్యులు బయటకు రాకపోవడం ఓట్ల లెక్కింపు జరుగుతున్న ఫలితాలు బయటకు వెళ్లదాని కాకపోవడంతో బయట ఉన్న అభ్యర్థుల అనుచరుల కార్యకర్తలు ఫలితాల కోసం ఆత్రుత పడ్డారు.

**రి కౌంటింగ్ అవకాశం రాలే**

లెక్కింపులో ఊహించని స్థాయిలో ఓట్లు ఒకే వైపు పడుతుండడంతో చాలామంది అభ్యర్థుల ఆశలు నీరుగారాయి. స్వల్ప తేడాతో విజయ అవకాశాలు కోల్పోతే మళ్ళీ రికౌంటింగ్ చేయించాలని ఆశ అభ్యర్థులలో కనిపించినప్పటికిని వారి అంచనాలని తలకిందులయ్యాయి. చాలావరకు ఎక్కడ కూడా మెజార్టీ ఎక్కువగానే ఉంది. ఈసారి చెల్లని ఓట్ల సంఖ్య కూడా చాలా తక్కువగాని కనిపించింది. ఒక్కో గ్రామంలో మెజార్టీ 200 నుండి 800 వరకు ఉందంటే ఓటర్లు దాదాపుగా ఒకే వైపు మొగ్గు ఉన్నట్లుగా కనిపించింది. రెండు మూడో రౌండ్లోని ఆ విషయం స్పష్టంగా తెలిసిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో రికౌంటింగ్ కూడా చేయించుకునే అవకాశం అభ్యర్థులకు చాలావరకు లేకుండా పోయింది. చివరి రెండు రౌండ్ల కంటే ముందుగా గెలుపు అంశం బయటకు తెలియడంతో సంబరాలు ప్రారంభమయ్యాయి. అధికారుల ముందస్తు ప్రణాళికతో చాలా గ్రామాల్లో కౌంటింగ్ దాదాపు 11 గంటలకంటే ముందుగానే ముగిసిపోయింది. ఎవరికి గెలుస్తారని నమ్మకంతో కనిపించారు అలాంటి అభ్యర్థులే చాలా గ్రామంలో పరాజయం పాలైనట్లు కూడా స్పష్టం చేస్తున్నాయి. మొదటినుండి పెట్టుకున్న అంచనాలు తలకిందులు కావడంతో పరాజయాలను మూటకట్టుక తప్పలేదు. ఉపసర్పంచ్ ఎన్నిక విషయంలను దాదాపుగా ఇదే పరిస్థితి. చాలా గ్రామాల్లో ఆ పదవి పై ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు వార్డ్ సభ్యులుగా ఓడిపోవడంతో కొన్ని గ్రామాల్లో కొత్త వారికి అవకాశాలు లభించింది. ఏది ఏమైనప్పటికిని ఈసారి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్ల నాడిని అటు అభ్యర్థులు గానీ ఇటు విశ్లేషకులు కానీ పట్టుకోలేకపోయారన్నది స్పష్టంగా తెలిసిపోయింది.

### నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించిన కానిస్టేబుల్ మహమ్మద్



ధర్పల్లి డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో మిత్రుడు కానిస్టేబుల్ అహ్మద్ నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలను అభివృద్ధి పథకంలో నడిపించాలని గ్రామాలలో ఉన్న రోడ్ల సమస్యలపై దృష్టి పెట్టి అభివృద్ధివైపు అడుగులు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వినయ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సహకారంతోనే ఎన్నికలు ప్రశాంతం పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 18 (ప్రజాజ్యోతి) నిజామాబాద్‌లో గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ను వెలువడిన నాటి నుండి డిసెంబర్ 17 వరకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కృషి చేసిన అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజలందరికి ఈ సందర్భంగా నా యొక్క కృతజ్ఞతలు.శాంతి భద్రతల కోసం కిందిస్థాయి ఉద్యోగుల నుండి ఉన్నతాధికారుల వరకు ఎనలేనికృషి చేయడం జరిగిందని ప్రజలు మరియు పోలీసు అధికారుల మధ్య సమన్వయంతోనే ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎంతో తోడ్పడటం జరిగిందని బిగౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.

### గ్రామ సర్పంచ్

# ఉప సర్పంచ్‌లకు సన్మానం



ఆర్మూర్,డిసెంబర్18(ప్రజాజ్యోతి) ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నుకోబడిన అప్పాలా గణేష్ ఉప సర్పంచ్ సుతీన్ లను శాలువా పూలమాలలతో సన్మానం చేసిన గ్రామ సొసైటీ చైర్మన్ బంటూ మహిపాల్, వైస్ చైర్మన్ తూర్పు రాజు,డైరెక్టర్ లు శ్రావణ్ భాస్కర్ గంగారాంఅలాగే మాజీ వైస్ ఎం పి పి ఈ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతలకు

# ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

దర్పల్లి:డిసెంబర్/ 18(ప్రజా జ్యోతి) ధర్పల్లి పీఎస్‌కు నూతన ఎస్ఐగా సాయి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై



మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు ట్రాఫిక్ నియమాలు అందరు పాటించాలి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను ఉపయోగించుకోవాలని, యువత మత్తు పదార్థాలు బారిన పడకూడదని, ధర్పల్లి మండలం ప్రజలు శాంతి భద్రతల విషయంలో సహకరించాలని కోరినారు.

# పాలసీ కడితేనే పింఛన్ ఇస్తా

– ఇస్రోజీవాడి బిపిఎం పెంటయ్య హుకుం

కామారెడ్డి రూరల్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) పాలసీ కడితేనే పింఛన్ ఇస్తాని లేకుంటే లేదని ఇస్రోజీవాడి బి పి ఎం పెంటయ్య వేధిస్తున్నాడని మండలంలోని ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన స్వర్ణలత అని మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలసీ కట్టాలని గత సంవత్సరం నుంచి తన ఇంటికి వస్తున్నాడని ఇంటికి వచ్చి జిరాక్సు తీసుకెళ్లాడని డబ్బులు ఇప్పుడు లేవు ఇప్పుడు కట్ట అని చెప్పినట్లు ఆమె పేర్కొన్నారు తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని నా వద్ద డబ్బులు లేవని నా వద్ద వంద రూపాయలు ఉంటే వందనే అవసరాన్ని వేడుకున్న వినకుండా పాలసీ బలవంతంగా చేశాడని తెలిపింది పింఛన్ కోసం వెళితే వేలు పెట్టుకుంటుండు కానీ డబ్బులు ఇస్తలేడని కానీ ఆవేదన వ్యక్తం చేసింది ఇదేందని అడిగితే పాలసీ డబ్బులు ఇయ్యి లేదంటే పెన్షన్ డబ్బులు పట్టుకుంటానని చెబుతున్నాడని తెలిపింది గత ఐదు నెలలుగా తమకు పెన్షన్ డబ్బులు ఇవ్వడం లేదని పేర్కొంది దసరా నుంచి ఇబ్బంది చేస్తుండు నాకు పింఛన్ వస్తేనే పొట్ట గడుస్తుంది నాకు ఇద్దరు ఆడపిల్లలు తన భర్త కూడా చనిపోయారని తెలిపింది ఏమన్నా అంటే ఏడ చెప్పుకుంటావో చెప్పుకో పో అంటూ బెదిరిస్తుండని ఆరోపించింది డబ్బులు కూడా 2016 రూపాయలకు బదులు 2000 రూపాయలు ఇస్తున్నాడని తెలిపింది నాకు పింఛన్ ఇప్పించి తమకు న్యాయం చేయాలని పేరుకుంది.

### ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను

# విజయవంతం చేయాలని ప్రత్యుషరెడ్డి పిలుపు



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్ర పరిధిలోని ఇంటర్, డిగ్రీ, మెడికల్, పాలిటెక్నిక్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఒక ముఖ్యమైన సమాచారం. తెలంగాణలో నిర్వహించనున్న 44వ రాష్ట్ర మహాసభలు ఈసారి శంషాబాద్ విభాగ్ కేంద్రంగా జనవరి 3, 4, 5 తేదీలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రశ్నించే ఏకైక విద్యార్థి సంఘంగా ఏబీవీపీ ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు. విద్యా హక్కులు, మౌలిక సదుపాయాలు, భద్రత, ఉపాధి అంశాలపై విద్యార్థుల గొంతుకగా ఏబీవీపీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ మహాసభల ద్వారా విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున కామారెడ్డి జిల్లా కేంద్రంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏబీవీపీ నాయకురాలు ప్రత్యుషరెడ్డి పిలుపునిచ్చారు.

# పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే లెప్రసి సర్వే కొనసాగిస్తాం

– సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 18. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వేకు డబ్బులు చెల్లించకుండా మళ్ళీ సర్వే నిర్వహించాలని అధికారులు ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ దివ్య కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ డబ్బులు చెల్లించకుండా మళ్లీ సర్వే కొనసాగించాలని అధికారులు ఒత్తిడి చేయడం అధికారులు మాట తప్పడమేనని ఆయన సందర్భంగా అన్నారు.. గత సంవత్సరం నిర్వహించిన లెప్రసీ సర్వేకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు మళ్లీ సర్వే నిర్వహించాలని పీహెచ్ సి ల వారీగా ఆశాలపై ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని ఆయన అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా డ్యూటీలు నిర్వహిస్తే ఇంతవరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఈ నెలలో 11 14 17 తేదీలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆశ వర్కర్లు విధులు నిర్వహిస్తే ఇప్పటివరకు ఒక రూపాయి చెల్లించలేదని ఆయన అన్నారు.. అదేవిధంగా గతంలో నిర్వహించిన పల్స్ పోలియో డబ్బులు కూడా చెల్లించ లేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్సిస్ టీబీ టార్గెట్ రద్దు చేయాలని సబ్ సెంటర్లో ఓపి డ్యూటీలను రద్దు చేసి ప్రతినెల ఆశ బిల్ పేపర్స్ కు సర్వేకు సంబంధించిన సామాగ్రి అధికారులు ఇవ్వాలని ప్రతి నెల ఆశా బిల్ పేపర్ అధికారులు ఇవ్వకుండా ఆశాలతో తెప్పిస్తున్నారని క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ ఇవ్వాలని ఆశా డే సందర్భంగా ఆశలకు ఇచ్చే వ్యాక్సిన్లు సబ్ సెంటర్లు వారిగా డోర్ డెలివరీ చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని లేదంటే సర్వేను పూర్తిగా బహిష్కరిస్తామని ఈ సందర్భంగా అధికారులకు విన్నవించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కీసరి ఇందిరా లతా మంజుల మమత రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా మొబైల్ యాప్ వీడియో కాన్ఫరెన్స్

– ఏవో భాను శ్రీ





రామారెడ్డి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేసే విధానాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఐఏఎస్ గోపి వ్యవసాయ శాఖ అధికారులకు మరియు డీలర్లకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాప్ ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ యాప్ లో సమీప డీలర్ల వద్ద జిల్లా స్థాయిలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయో రైతులు చూసుకునే సౌలభ్యం కలదు అన్నారు.ఈ యాప్ లో రైతులు తమ పంట వివరాలు సాగు విస్తీర్ణం నమోదు చేసిన వెంటనే యూరియా పరిమాణం స్వయంచాలకంగా లెక్కింపబడుతుంది. బుకింగ్ పూర్తయిన వెంటనే బుకింగ్ ఐడి లభిస్తుంది. ఆ ఐడి చూపించి యూరియాను పొందవచ్చని తెలియజేశారు. ముందస్తు బుకింగ్స్ సౌకర్యంతో పాటు అనుకూలమైన డీలర్ ను ఎంపిక చేసుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో భాను శ్రీ,ఏఈవోలు నికిత, భవిత మరియు డీలర్లు పాల్గొన్నారు.

# సిరికొండలో నూతన సర్పంచులు, ఉపసర్పంచులకు ఘన సన్మానం

– గ్రామాల అభివృద్ధే లక్ష్యం – కలిసికట్టుగా పనిచేద్దాం: తాహెర్ బిన్ అందాన్



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 18 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో గురువారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ అందించడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి కిషన్, కేత్ అధ్యక్షుడు సర్కారెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమన్వయంతోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ రానున్న రోజుల్లో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లుగా మీరు ప్రజల నుంచి పొందిన బాధ్యతను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కేటాయించే నిధులను ప్రాధాన్యత గల పనులకే వినియోగించాలని అన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హితవు పలికారు. గ్రామాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మీకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని భరోసా ఇచ్చారు. కొండూరు గ్రామానికి ఒక చెక్‌డ్యాం, చిన్నవాల్గోటు గ్రామానికి మరో చెక్‌డ్యాం ఎమ్మెల్యే ద్వారా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ చెక్‌డ్యాంలు సాగునీరు, భూగర్భ జలాల పెంపుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఏవైనా సమస్యలు, అవసరాలు ఉంటే మా వంతు సహకారంగా ఎమ్మెల్యే దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. చివరగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి ఏఎంసీ డైరెక్టర్ రిక్కల మల్లేష్, మైలారం సర్పంచ్ సదానందం, ఉపసర్పంచ్ నితిన్‌తో పాటు కొండూరు, గడ్కోల్, న్యావనంది తాళ్ల రామడ్గు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచులుగా మున్నూరు కాపులు

రాష్ట్ర కార్యదర్శి డొంగ్లి శ్రీనివాస్



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) బీర్కూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా మున్నూరుకాపు ముద్దుబిడ్డ అరిగే ధర్మతేజ గెలుపొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ఈ%ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి డొంగ్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నుంచు మున్నూరు కాపులు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రజలకు ఎంతో సేవ చేయాలని తెలియజేశారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 18: ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మబలుకుతూ సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, సూచించారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా, సైబర్ నేరాలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోస్టర్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు తదితర రద్దీ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన సైబర్ నేరాల పోస్టర్లు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, బస్సు స్టాండ్ లలో, మార్కెట్లలో వంటి ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధానంగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్స్, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్తుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇమెయిల్‌ల ద్వారా లింకులు పంపి మోసపూరిత వాగ్దానాలతో డబ్బులు బదిలీ చేయించుకుని మోసం చేస్తున్న ఘటనల పై పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు.ఇలాంటి మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా %షుషు.ఛఎవతీఛతీఱవవ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, లేక సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, ఆర్ ఐ శైలందర్, ఆర్ ఎసై నరేష్, సైబర్ క్రైమ్ సిబ్బంది సయ్యద్, సాయికిరణ్ పాల్గొన్నారు.

# ఎమ్ఎస్ అగర్వాల్ కంపెనీ ప్రమాదంలో మరో కార్మికుడు మృతి



మనోహరాబాద్ డిసెంబర్ -18 :- (ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో మంగళవారం జరిగిన బాయిలర్ బట్టి పేలుడులో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో కార్మికుడు అర్ధరాత్రి మృతి చెందాడు. అయితే అతను బీహార్ రాష్ట్రానికి చెందిన రాజేష్ పాండేగా గుర్తించారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నట్లు తోటి కార్మికులు తెలిపారు ఎంఎస్ అగర్వాల్ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరుకోవడంతో కంపెనీ యజమాని పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గ్రామస్తులు, సిపిఎం నాయకులు కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు.

# రాజీయే రాజమార్గం

– జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 18: ఈ నెల 21 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు.రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం %డ% కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు.మెదక్ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచిస్తు చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు దారితీసే నిజమైన మార్గమని పేర్కొన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.అదే విధంగా జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు విధులు నిర్వర్తించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని తెలిపారు.తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలను కునే వారు సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

# బుచినేల్లి ఇండస్ట్రీయల్ ఏరియా రోడ్స్ బాగుచేయాలి

– సీఐటీయూ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో పర్యటన

– బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లను తక్షణమే వేయాలి

– గుంతల మయంగా మారిన రోడ్లతో ప్రమాదాలకు గురవుతున్న కార్మికులు

– కనీస వసతులు కల్పించడంలో విఫల మవుతున్న పాలకులు




జహీరాబాద్, డిసెంబర్ 8( ప్రజా జ్యోతి న్యూస్ ) జహీరాబాద్ మండలంలోని బూచినేల్లి పారిశ్రామిక ప్రాంతం మహీంద్రా వెండర్ పార్కులో పూర్తిస్థాయిలో రోడ్లు గుంతల మయంగా మారడంతో కార్మికులు డ్యూటీకి వెళ్లేందుకు వచ్చి వెళుతున్న కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికే కొంతమంది కార్మికులు ప్రమాదాలకు గురై హాస్పిటల్ పాలయ్యారని, ఈ విషయమై అనేకసార్లు విన్నవించిన సమస్య పరిష్క రించకపోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే కొత్త రోడ్లు వేయాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ డిమాండ్ చేశారు. గురువారం ఈ సమస్యపై బుచినెల్లి ఇండస్ట్రియల్ ఏరియాల సిఐటియు ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ మాట్లాడుకు టీజీఐఐసీ పరిధిలోకి వచ్చే ఈ మహీంద్రా వెండర్ పార్కులో అనేక రకాల పరిశ్రమలు ఉన్నాయని వేల మంది కార్మికులు రోజువారిగా డ్యూటీలకు వస్తూ వెళ్తూ ఉంటారని ఫస్ట్ షిఫ్ట్ వచ్చే కార్మికులు సెకండ్ షిఫ్ట్ అయ్యి వెళ్లే కార్మికులు నైట్ షిఫ్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారడంతో కింద పడి కార్మికులు ప్రమాదా లకు గురై హాస్పిటల్ లో పాలవుతున్నారని అయినా టీజీఐఐసి అధికారులు పాలకులు పట్టించుకోక పోవడం సరైనది కాదని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఈ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య కొన్ని వేల మందిదీ అయినా కూడా పట్టించుకోకపోవడం దారుణమని, తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వివిధ పరిశ్రమల సీఐటీయూ నాయకులు సందీప్ రెడ్డి నరేష్ నారాయణ కిరణ్ బాల్రాజ్ మహా లింగ శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కుట్ర చేస్తున్న మోడీ

– స్కీమ్‌ను మార్చడమంటే పేదల పొట్ట కొట్టడమే


– కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్

– మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు







మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 18 : పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యం తో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మండిపడ్డారు.స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు.పార్టీ పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటున్నదని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదని అన్నారు. పేదలు, రాష్ట్రాలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ–జీరామ్ జీ)గా మార్చే బిల్లును ఎమ్మెల్యే రోహిత్ రావు తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీ ర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రాలపైమోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన 30 కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని నీరుగార్చటం తగదని పేర్కొన్నారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని తెలిపారు. అయితే, ప్రస్తుత బిల్లులో కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించడం, 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను ఆపటం వల్ల కూలీలు పనికోల్పోయే అవకాశం ఉంటుందని ఎత్తిచూపారు. చట్టానికి ఉన్న మహాత్మాగాంధీ పేరును తొలగించి ఇప్పుడు వికసిత.. భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గరీ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్(విబి జి రాంజీ)గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ పని దినాలను 200కి పెంచాలనీ, రోజుకూలిని రూ.307 నుంచి రూ.600 వరకు పెంచడంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు, శ్రీనివాస్ చౌదరి, సాన సత్యనారాయణ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముత్యం గౌడ్,తొడుపునూరి శివరామ కృష్ణ, లక్ష్మీనారాయణ గౌడ్,లింగం,సరాఫ్ యాదగిరి,ప్రభాకర్, నాగరాజు హరిత, అశ్విని, గోదల జ్యోతి, తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, శంకర్,బెండేల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులందరికీ ఈ- కెవైసి తప్పనిసరి

– జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్



మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 18 : జిల్లాలోని రేషన్ కార్డుదారులందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం (ఏన్ ఏఫ్ ఏస్ ఏ) కింద అర్హులైన లబ్దిదారులందరికీ ఈ– కె వై సి ప్రక్రియ తప్పనిసరిగా అమలు చేయబడుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుదారులు తమ ఈ– కె వై సి పూర్తి చేయకపోతే ఈ– పాస్ యంత్రం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం సాధ్యం కాదని అన్నారు. అయినప్పటికీ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో 205 కొంతమంది లబ్ధిదారులు ఈ– కె వై సి పూర్తి చేయకపోవ డంగమనించబడింది. జిల్లాలోని అన్ని రేషన్ కార్డుదారులు వెంటనే తమ సమీపంలోని రేషన్ షాపుకు వెళ్లి ఈ– కె వై సి ప్రక్రియను పూర్తి చేయవలసింది గాసూచించడమైనది. అని తెలిపారు అలాగే జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు మీ యొక్క రేషన్ షాప్ ను తెరిచి ఉంచి తమ పరిధిలోని రేషన్ కార్డుదారులందరి ఈ – కె వై సి ను 100 శాతం పూర్తిచే యించి, వారికి పూర్తి అవగాహన కల్పించవల సిందిగా ఆదేశించడమైనది. ఈ– కె వై సి పూర్తయిన రేషన్ కార్డులకు మాత్రమే రేషన్ సరుకులు పంపిణీ చేయబడతాయి. కావున ఈ– కె వై సి పూర్తి చేయని రేషన్ కార్డులకు రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేయబడు తుంది అని స్పష్టం చేశారు.. ఈ– కె వై సి పూర్తి చేయడంలో లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత రేషన్ షాప్లో సహాయం అందించబడు తుందని తెలిపారు.

# నరోత్తంరెడ్డిని కలిసిన సర్పంచ్ శేఖర్ గౌడ్

చిన్నకోడూరు, డిసెంబర్18,(ప్రజా జ్యోతి):- గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా చంద్లాపూర్ గ్రామ సర్పంచి భారీ మెజార్టీ తో గెలుపొందిన నేపథ్యంలో సురగోని శేఖర్ గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు నరోత్తంరెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజాసమస్యలు, రాబోయే కార్యాచరణపై చర్చించినట్లు తెలిపారు.సర్పంచ్ శేకర్ గౌడ్ వెంట బీజేవైం మండల అధ్యక్షుడు నాగరాజు,నాయకులు రమేష్ ఉన్నారు.



# పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి

– తొగుట మండలంలో పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ





తొగుట డిసెంబర్ 18,(ప్రజాజ్యోతి):- పాఠశాలల పరిసరాలు, తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తొగుట మండలంలో ని కాన్గల్, రాంపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, మెట్టు, బడారుపల్లి, చందాపూర్ పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల కాన్గల్ లో దాతల సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రాథమిక పాఠశాల రాంపూర్, ప్రాథమికోన్నత పాఠశాల జప్తి లింగారెడ్డి పల్లె, ప్రాథమిక పాఠశాల మెట్టు, బండారుపల్లి లోని పాఠశాలలో పాఠశాల వసతులు, పాఠశాల పరిసరాలు, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేసారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రభుత్వము సరఫరా చేసిన ప్లే మెటీరియల్ ను పరిశీలించి ప్రతి పాఠశాల విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండే విధంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల లోని మూడో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి లో జరిగే జరిగే ఎఫ్ఎల్ఎన్ పరీక్షల గురించి విద్యార్థులను సంసిద్ధులను చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు ప్లే గ్రౌండ్, మూత్రశాల లు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని అలాగే స్టూడెంట్ కౌన్సిల్ సిస్టం పరిశీలించిన అనంతరం విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంచాలని బోధనలో టిఎల్ఎం ను ఉపయోగించాలని, టిఎల్ఎమ్ లను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. డిఇఓ వెంట ఎంఈఓ వి నర్సయ్య ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# ఇజ్రా చిట్టెంపల్లిలో యువ విప్లవం
# 21 ఏళ్లకే సర్పంచ్‌గా వందన విజయ్ సంచలన విజయం

- మోమిన్‌పేట్ మండలంలో పండుగ వాతావరణం
- యువత శక్తికి ప్రజల తీర్పు
- అభివృద్ధి ఆశయాలకు ఘన మద్దతు

**మోమిన్ పేట్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట్ వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఇజ్రా చిట్టెంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో యువ నాయకుడు వందన విజయ్ ఘన విజయం సాధించారు. యువత ఆశయాలకు ప్రతీకగా నిలిచిన వందన విజయ్‌కు గ్రామ ప్రజలు అపూర్వమైన మద్దతు అందిస్తూ భారీ మెజారిటీతో గెలిపించారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా, గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, యువత ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల బలోపేతం వంటి అంశాలతో ప్రజల ముందుకు వెళ్లిన వందన విజయ్‌పై ఓటర్లు సంపూర్ణ విశ్వాసం ఉంచారు. ఈ విజయం గ్రామ రాజకీయాల్లో యువ నాయకత్వానికి దక్కిన స్పష్టమైన ప్రజాతీర్పుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఫలితాలు వెలువడగానే ఇజ్రా చిట్టెంపల్లి గ్రామం సంబరాల్లో మునిగిపోయింది. యువకులు, మహిళలు, పెద్దలు అంతా కలిసి బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు. గ్రామ వీధుల్లో నినాదాలు, శుభాకాంక్షలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ వందన విజయ్ మాట్లాడుతూ, "ఈ విజయం నా ఒంటరి గెలుపు కాదు. ఇది నాపై నమ్మకం ఉంచిన ప్రతి గ్రామవాసి గెలుపు అన్నారు. ఇజ్రా చిట్టెంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తాను అని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచ్‌గా పని చేస్తాను" అని హామీ ఇచ్చారు. యువతకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే గ్రామాలు ఎలా ముందుకు సాగగలవో చూపించే ఉదాహరణగా ఈ విజయం నిలిచిందని గ్రామ పెద్దలు ప్రశంసించారు. ఇజ్రా చిట్టెంపల్లి గ్రామంలో యువ పాలనకు ఇది ఒక నూతన అధ్యాయంగా మారింది అని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ యువ జంటకు అభినందనల వెల్లువ వెదజల్లుతుంది.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం

నూతన సర్పంచ్‌లకు సత్కరించిన కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పరిగి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయాలు సాధించి ప్రజల మద్దతును చాటుకుంది. తొండపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రంపల్లి కృష్ణయ్య భారీ మెజారిటీతో సర్పంచ్‌గా గెలుపొందారు. ఈ సందర్భంగా కృష్ణయ్యను వార్డు మెంబర్లను అలాగే గ్రామస్తులను పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, మొత్తం ఎనిమిది వార్డులకు గాను ఏడు వార్డుల్లో బీఆర్ఎస్ మద్దతు ఉన్న వార్డు మెంబర్లు విజయం సాధించడం ప్రజల్లో అధికార పార్టీపట్ల ఉన్న వ్యతిరేకతను స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పరిగి మండలం ఖుదావన్‌పూర్ గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన యాదయ్య భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. యాదయ్యతో పాటు గోపాల్, ఉపసర్పంచ్ నర్సింలును మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారు సత్కరించారు. గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పోనేమోని మాణిక్యం విజయం సాధించడంతో, మాణిక్యంని కూడా కొప్పుల మహేష్ రెడ్డి సన్మానించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని విజేతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ, సాధిక్ ముల్సాబ్, సిద్దిఖీ, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో.. చెప్పే దమ్ము ఉందా..?

- స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం
- భారాసలో ఉన్నట్లుగా చెప్పుకొని ప్రజలను మోసం చేయడం అన్యాయం
- అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరింది నిజామా..? కాదా..?
- పార్టీలు మారే ఊసరవెల్లుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ప్రజా పోరాటాలు చేస్తాం
- శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వంపై శేరిలింగంపల్లి యువ నేత, భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగంను పట్టుకొని తిరుగుతారని, రాజ్యాంగ స్ఫూర్తి అని చెబుతారని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం ద్వంద నీతికి పరాకాష్ట అన్నారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ఎమ్మెల్యేల అనరత పిటిషన్ లపై స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక నేతలతో కలిసి సమావేశం అయ్యారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై పోరాడుతామన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారని రాష్ట్రంలోని ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవం కాదా..? అని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ప్రశ్నించారు. దమ్ముంటే ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలని సవాల్ చేశారు. భారాసలో ఉన్నట్లుగా చెప్పుకునే ధైర్యం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఉందా..? అని మండిపడ్డారు. ప్రజలు పిచ్చోళ్లు కాదని, అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు. శేరిలింగంపల్లిలో అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరింది నిజామా..? కాదా..? చెప్పాలన్నారు.



పార్టీలు మారే ఊసరవెల్లుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవీందర్ యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజా పోరాటాలు చేస్తామని, రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి మాజి ప్రధానకార్యదర్శి గంగారాం సంగరెడ్డి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ బి సి నాయకులు ముద్దంగుల మల్లేష్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యామలవలస, వసంత్ నాయుడు, నవీన్ రెడ్డి,పవన్ యాదవ్, కోటేష్,జస్వంత్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా పార్లమెంట్ ప్రసంగం మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని రాజధాని గార్డెన్స్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గౌరవనీయులు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ ప్రసంగం మరియు అంశాలపై ప్రత్యేక వీడియో ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామచంద్రరావు మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న అక్రమాలు, ఓటు చోరీ, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే కుట్రలను ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు ముఖ్యంగా విదేశీ చొరబాటుదారులైన రోహింగ్యాలు మరియు బంగ్లాదేశీలు అక్రమంగా దేశంలోకి ప్రవేశించి, రాష్ట్రంలో నివసిస్తూ ఓటర్ల జాబితాల్లో పేర్లు చేర్చుకుంటున్న ప్రమాదకర పరిస్థితి నెలకొందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమ నివాసాలకు అడ్డుకట్ట వేయాలంటే (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను కచ్చితంగా, కఠినంగా అమలు చేయాల్సిందేనని ఆయన గట్టిగా స్పష్టం చేశారు. అమలు ద్వారానే అక్రమ ఓటర్లను తొలగించి, దేశ భద్రతను మరియు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ ఆలే భాస్కర్, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బొల్గాం యశ్వాల్ గౌడ్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బండారి భాస్కర్, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు నాయకోటి పవన్ కుమార్, మొద్దు లచ్చిరెడ్డి, రంగా నరసింహ గుప్త, చింతల అరుణ, సురేందర్ యాదవ్, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, బూత్ అధ్యక్షులు, అలాగే రంగారెడ్డి జిల్లా కార్యకర్త సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అని తెలియజేశారు.



# అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల ప్రీతం



**శేర్లింగంపల్లి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** శంషాబాద్ బస్టాండ్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద, నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్ష సాధింపుతో, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పై చేపట్టిన చర్యలను నిరసిస్తూ టీపీసీసీ, డిసిసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల ప్రీతం పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, మైనారిటీ నాయకులు, లేబర్ సెల్ నాయకులు, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, బీసీ దళ్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

# వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు





**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి) :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా కన్నులపండువగా నిర్వహించెదరు. ఈ బ్రహ్మోత్సవాలు వచ్చే భక్తులు తమ కానుకలను స్వామి వారి హుండీలో వేసి తమ మొక్కులను తీర్చుకుంటారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి స్నేహలత సమక్షంలో నిర్వహించారు. హుండీలో శ్రీవారికి రూ.56,058 ఆదాయం వచ్చినట్లు ఈఓ స్నేహలత తెలిపారు.భక్తులు శ్రీవారికి సమర్పించిన 7రోజుల ఆదాయమనీ ఆలయ చైర్మన్ పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే రూ.3వేలు అధికంగా వచ్చినట్లు వారు పేర్కొన్నారు. శ్రీవారి హుండీ లెక్కింపులో ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి స్నేహలతతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మరియు గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు ముక్తాల స్వామి గౌడ్,తిక్కల యాదయ్య,కాకి లక్ష్మయ్య,ధానగల్ల వెంకటయ్య, దుగ్గపురం జంగయ్య, బోదాస్ జంగయ్య, గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి అంజనేయులు,గ్రామ పెద్దలు యువకులు ఉన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారు

– ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్

– టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి భరత్ నగర్ కాలనీలోని యువసేన గ్రౌండ్‌లో యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. నిర్వాహకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దీపక్ జాన్, తూము వేణు, నయీమ్, మోసిన్, జగదీష్, వెంకటేష్, జాస్పర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**యాలాల్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి :** విద్యుత్ ఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన యాలాల మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన గొల్ల శ్రీనివాస్ కు చెందిన ఆవు గడ్డి మేత కోసం వెళ్లి పొలం గట్టున ఉన్న ట్రాన్స్ఫార్మర్ షాక్ తో మృతి చెందింది. బాధితులు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తూ గత సంవత్సరమే రూ.70 పెట్టి ఆవును కొన్నానన్నారు. ప్రతిరోజు 8 లీటర్లు ఇచ్చే ఆవులు కోల్పోవడంతో తనకు జీవనాధారం కరువైందన్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని అన్నారు.

# రికౌంటింగ్ చేసి మాకు న్యాయం చేయండి

– ఆర్ఓ, ఎస్ఐ అనుమానాస్పద వ్యవహారంపై విచారణ జరిపించాలి

**యాలాల్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి :** యాలాల మండల కేంద్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్ వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు అనుమానం ఉన్నందున ఆ దిశగా రికౌంటింగ్ కు ఆదేశించి తమకు న్యాయం చేయాలని సర్పంచ్ అభ్యర్థి సిద్రాల శ్యాం ప్రసాద్ గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేసే విధంగా జరిగిన సంఘటనలను వినతిపత్రం ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. ఎన్నికలు పూర్తయిన తరువాత బ్యాలెట్ బాక్స్ లు పెట్టిన స్ట్రాంగ్ రూమ్ కు తాళం వేయకపోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు చేపట్టాల్సిన కౌంటింగ్ ప్రక్రియ 4 గంటలకు ప్రారంభించడం మరో అనుమానానికి తెరతీస్తుందన్నారు. ఆర్ఓ ప్రవీణ్ కుమార్, ఎస్సై విఠల్ రెడ్డి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రం లోనికి ఎవరిని అనుమతించలేదన్నారు. ఈ ఇద్దరి వ్యవహార శైలిపై నిష్పక్షపాతంగా విచారణకు ఆదేశించగలరని కలెక్టర్ కు విన్నవించడం జరిగిందన్నారు. కౌంటింగ్ ఏజెంట్ రాకముందే బ్యాలెట్ బాక్స్ లను చిందరవందరగా ఉంచారన్నారు. కౌంటింగ్ ఏజెంట్ గా వెళ్లిన తమ తండ్రి సిద్రాల శ్రీనివాస్ ను కౌంటింగ్ ఏజెంట్ గా అనుమతించలేదన్నారు. వార్డ్ నెంబర్ 12లో మహారాష్ట్రకు సంబంధించిన 25 మంది వ్యక్తులు ఓటు హక్కును ఎలా వినియోగించుకోన్నారన్నారు. ఎస్టి లంబాడాలు తమ గ్రామంలో లేకున్నా 8 మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. యాలాల గ్రామంలో నివాసం లేనటువంటి 60 మంది ముస్లిం మైనార్టీలు ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి తమకు న్యాయం చేయగలరని ఈ సందర్భంగా వినతిపత్రం ద్వారా కలెక్టర్ కు తెలియజేయడం జరిగిందన్నారు.

# హోటల్స్ స్వాగత్ గ్రాండ్‌లో నేడు వెనోర ఈవెంట్ సీజన్-4 ప్రారంభం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** నాగోల్ డివిజన్ పరిధిలోని అల్కాపురి సమీపంలో ఉన్న హోటల్ స్వాగత్ గ్రాండ్‌లో నేడు 19న క్రిస్మస్ న్యూ ఇయర్ ప్రత్యేక ఎడిషన్‌గా వెనోర ఈవెంట్ సీజన్-4 లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభం కానుంది. ఈ ఎగ్జిబిషన్ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు శ్రీలత, వెంకి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలకు ప్రత్యేకంగా ఆకట్టుకునే విధంగా వివిధ రకాల సారీస్, డ్రెస్సులు, కిడ్స్ వేర్‌తో పాటు షాపింగ్‌కు అనుబంధంగా వినోద కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తంబోలా గేమ్స్‌తో పాటు ఫ్రీ ఎంట్రీ ఉండటంతో సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలు షాపింగ్‌తో పాటు వినోదాన్ని ఆస్వాదించేలా ఈ ఎగ్జిబిషన్‌ను రూపొందించినట్లు తెలిపారు. స్థానిక మహిళలు మరియు ప్రజలు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున సందర్శించి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ1,50,000 విరాళం

– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి డివిజన్ పరిధిలోని శ్రీరామా హిల్స్ కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తన జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ1,50,000 ఒక లక్షా యాభై వేల రూపాయలు విరాళం అందించారు. ఎన్నో సంవత్సరాలుగా కాలనీ వాసుల కళగా ఉన్న ఈ ఆలయ నిర్మాణం ఇప్పుడు కార్యరూపం దాల్చుకోవడం, అందులో తాను భాగస్వామ్యుడిని అవ్వడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఆయన అన్నారు. ఇందుకు కారణం అయిన ఆలయ ట్రస్ట్ వారికి, కాలనీ సంక్షేమ సంఘానికి, కాలనీ పెద్దలకు, నివాసులకు, ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హిల్స్ కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేమా రెడ్డి, రాజయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 లక్షల 25 వేల ఎన్ఓసి అందజేత




**బోయిన్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి లోని మోండా డివిజన్, కుమ్మరిగూడకు చెందిన రాగి రమేష్ సతీమణి లక్ష్మి అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పందించి, చికిత్స ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి మంజూరుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు.ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.3,25,000/-ఎల్ఓసి ను గురువారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ బాధిత దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితురాలు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నారు.పేద ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, అవసరమైతే చికిత్స విషయమై నిమ్స్ వైద్యులతో స్వయంగా మాట్లాడి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బాధిత దంపతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, మురళీ ముదిరాజ్, నాగరాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలోని బాపూజీ నగర్‌లో గల అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు పోషకాహార కిట్లను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డ్రై ఫ్రూట్స్‌తో పాటు చాక్లెట్లు, బిస్కెట్లు, పిల్లలకు అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు కూడా అందజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న పేద పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జంపన ప్రతాప్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేతలు సాయిబాబా యాదవ్, నరసింహ, అజిత్ కళ్యాణ్ చరణ్ సింగ్, అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు కళ, వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోమతి, ఆశా వర్కర్ గౌతమి, ఆర్.పీ. అనూష తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్ ఏర్పాటు

కథలాపూర్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద హైమాస్ లైట్లను వార్డు మెంబర్ కల్లెడ రాజశేఖర్ ఏర్పాటు చేయించారు. గురువారం స్థానిక నూతన సర్పంచ్ న్యావనంది శేఖర్ హైమాస్ లైట్లను ప్రారంభించారు. కాగా కథలాపూర్ మండల కేంద్రంలో



ప్రమాణస్వీకారానికి ముందే వార్డు సభ్యులు ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి పనులు చేయిస్తుండడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో చిలుక అశోక్, వర్ధినేని లింగరావు, రవి, నర్సయ్య, నారాయణ, వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజ గౌడ్ ని సన్మానించిన పి ఆర్ టి యు టీఎస్ జగిత్యాల శాఖ

జగిత్యాల టౌన్, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లాలో మూడు విడుతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ ని జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ ని, ట్రైని జిల్లా



పంచాయతీ అధికారి రేవంత్ ని, డిఆర్డిఏ అడిషనల్ పిడి మదన్మోహన్ ని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి సన్మానించారు.

## జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో ఘనంగా జాతీయ కవలల దినోత్సవం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్లో జాతీయ కవలల దినోత్సవం ను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. కవల పిల్లల మధ్య ఉన్న ప్రత్యేకమైన అనుబంధాన్ని విద్యార్థులకు తెలియజేయడం, ఐక్యత, ప్రేమ, స్నేహ భావాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా అలంకరించి, బాలలకు అనువైన ఉల్లాసభరిత వాతావరణాన్ని సృష్టించారు. కవల పిల్లలు మరియు ఇతర విద్యార్థులు ఉత్సాహంగా




పాల్గొని కార్యక్రమాన్ని మరింత హర్షాతిరేకంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ వివిధ వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, పరస్పర సహకారం, సామాజిక నైపుణ్యాలను పెంపొందించవచ్చాని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో దశాబ్దకాలంగా కుట్రపూరిత రాజకీయాలతో వేధింపులు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, రోడ్డు పై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికను చట్టబద్ధంగా యంగ్ ఇండియా లింటెడ్ అప్పగిస్తే, అవినీతి జరిగిందంటూ దశాబ్ద కాలానికి పైగా సోనియా,



గాంధీ, రాహుల్ గాంధీని ఈ డీ కేసులతో వేధించింది ఢిల్లీ హై కోర్టు తీర్పుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిజాయితీ మరోసారి రుజువు అయింది. ఏవిధమైన ఆధారాలు లేకుండా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన కుటుంబాలు వేదిస్తున్నారు. ఢిల్లీ హై కోర్టు లో చార్జ్ షీట్ దాఖలు చేయడం బీజేపీ కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనం. రెండు దశాబ్దాలుగా గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కుట్ర చేస్తోంది. మహాత్మ గాంధీ పేరు మీదుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పథకానికి పేరు మార్చే కుట్ర చేస్తు, బీజేపీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తోంది అని అన్నారు.

## యూరియా బుకింగ్ పై అవగాహన సదస్సు..

### పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్...

సారంగాపూర్ , (ప్రజా జ్యోతి), డిసెంబర్ 18.. ఈ నెల 20 నుంచి 'యూరియా బుకింగ్ యాప్' ప్రారంభం సందర్భంగా రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా, సమయానికి అందించేందుకు తెలంగాణ





రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. కొనపూర్ రైతువేదిక లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రైతులతో కలిసి పాల్గొన్నారు , యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం ఉందని, యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్బుక్కు లింక్ అయిన మొబైల్ నెంబర్కు ఓటిపి వస్తుంది. ఆ ఓటిపి ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది. దీనివల్ల అవకతవకలకు తావుండదు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల షాపును ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్లో ఉంది. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకుని తీసుకోవచ్చు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది. ఈ యాప్ ద్వారా పట్టా పాస్బుక్ కలిగిన రైతులు, ఆర్ ఓ ఆర్ ఎఫ్ పాస్బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్బుక్ లేని రైతులు (సంబంధిత ఏఈఓ లను సంప్రదించడ ద్వారా), కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది, దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుంది అని వ్యవసాయ శాఖ డైరెక్టర్ అన్ని జిల్లాల జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ లు), ఎరువుల డీలర్లకు యూరియా బుకింగ్ యాప్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లు ,రైతులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలోజిల్లా కేంద్రాలలో ఈ నెల 24 న నిరాహార దీక్షలు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 18,ప్రజాజ్యోతి జగిత్యాలజిల్లా కేంద్రంలో ఈ నెల 24 న నిరాహార దీక్షలు చేపట్టాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ




నిర్ణయంతీసుకున్నట్లు జగిత్యాల జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది 2025 డిసెంబర్ 18 గురువారం రోజున పెన్షనర్స్ భవన్ లో జిల్లా అధ్యక్షులు ఏ.నరేందర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరేందర్ రావు,కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి లు మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు ఇవ్వనందున చాలామంది మానసిక ఒత్తిడికి లోనై అసులుబాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన,స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ 2025 డిసెంబర్ నెల 24 న నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందు కోసం గురువారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిరాహార దీక్షకు రిటైర్డ్ బకాయిలు రాని ఉద్యోగులతో పాటు సర్వీస్ ఉద్యోగులు, పెన్షనర్లు ఎక్కువ సంఖ్యలో హాజరై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నిరాహార దీక్షకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయిల్నేని నరేందర్ రావు,ఎన్నం రాంరెడ్డి, కోశాధికారి మామిడాల లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు జి.దుబ్బయ్య, బి.రాజేశం, ఎ.చంద్రమౌళి, ఎం.శంకరయ్య, యకె. సదానందచారి, టి.గంగారాజం,కొండపలుకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ యశోద హాస్పిటల్స్లో విజయవంతమైన బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్

### సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కే అశోక్ కుమార్

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి ) సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ మరో వైద్య అద్భుతాన్ని సృష్టించింది. కరీంనగర్కు చెందిన 15 ఏళ్ల బాలుడు బ్లడ్ క్యాన్సర్తో బాధపడుతుండగా, అతనికి అలోజెనిక్ బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ను విజయవంతంగా నిర్వహించారు. సీనియర్ కన్సల్టెంట్ హెమటో%-%ఆంకాలజీ %&% బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ వైద్యుడు డాక్టర్ కె. అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన చికిత్స అనంతరం బాలుడు పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా కరీంనగర్ యశోద ఆస్పత్రిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...యశోద హాస్పిటల్స్లోని హెమటాలజీ మరియు బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ యూనిట్ ద్వారా లుకేమియా, లింఫోమాస్, మల్టిపుల్ మైలోమా, అప్లాస్టిక్ అనీమియా, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్ వంటి క్యాన్సర్ మరియు క్యాన్సర్ కాని రక్త రుగ్మతలకు వయోజనులు, పిల్లలకు సమగ్ర చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంటేషన్పై ప్రత్యేక దృష్టి సారించిన డాక్టర్ అశోక్ కుమార్ ఇప్పటివరకు పిల్లలు మరియు పెద్దలలో 400కు పైగా బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్లను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ





కేంద్రంలో కఠినమైన అంతర్జాతీయ వైద్య ప్రమాణాలు, ఆధునిక రోగ నిర్ధారణ పద్ధతులు, అత్యాధునిక మార్పిడి మౌలిక సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన బహుళ విభాగ వైద్య బృందం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సకాలంలో రోగ నిర్ధారణతో పాటు బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంటేషన్ వంటి అధునాతన చికిత్సల ద్వారా నేడు అనేక రక్త క్యాన్సర్లు మరియు జన్యు రక్త రుగ్మతలను పూర్తిగా నయం చేయడం లేదా నియంత్రించడం సాధ్యమవుతుందని డాక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ నైతిక విలువలతో కూడిన, అధిక నాణ్యతతో పాటు సరసమైన ఖర్చుతో మార్పిడి వైద్యం అందించేందుకు కట్టుబడి ఉందని, దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి హెమటాలజీ సేవలను అందిస్తున్నట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.

## పోతుగల్ గ్రామ సర్పంచ్గా ఎన్నికైన యాదమ్మ శ్రీనివాస్కు ఘన సన్మానం

ముస్తాబాద్, డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి ): పోతుగల్ గ్రామ సర్పంచ్గా ఎన్నికైన పెద్దియాదమ్మ శ్రీనివాస్ ని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీత శ్రీనివాస్ గారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రావు , నారాయణ రావు , మాజీ (ముస్తాబాద్) సర్పంచ్ ఒరగంటి తిరుపతి బాబు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోబెస్ట్ బేకరీ స్వీట్స్ ప్రారంభం.

వేములవాడ,డిసెంబర్ 18:ప్రజాజ్యోతి వేములవాడ ఈరోజు పట్టణం తిప్పాపూర్ బస్సు స్టాండ్ వద్ద నూతనంగా బెస్ట్ బేకరీ %&స్వీట్స్ ను మాజీ మునిసిపల్ చైర్పన్ రామతీర్థపు మాధవి ప్రారంభించారు, ఇట్టి కార్యక్రమంలో మాజీ సెస్ చైర్మన్ రామతీర్థపు రాజు మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, మారం కుమార్ జోగిని శంకర్, సుంకపాక రాజు షాప్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఏ శ్రీనివాస్.

జగిత్యాల ప్రతినిధి,డిసెంబర్18,ప్రజాజ్యోతి.. జగిత్యాల జిల్లా నూతన వైద్య , ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.



ఇప్పటివరకు జిల్లా వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ కె ప్రమోద్ కుమార్ డిప్యూటేషన్ పై పెద్దపెల్లి జిల్లాకు వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించి జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఏ ఎం ఓ సత్యనారాయణ, ఎన్ హెచ్ ఎం ,డి పి ఓ రవీందర్, హెచ్ ఈ ఓ లు రామ్ కుమార్ ,శ్రీధర్, రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటకం భూమేశ్వర్, తరాల శంకర్, సూపర్వైజర్లు శ్రీనివాస్, శ్యామ్, మురళి ,తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువజన సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

### 2025-26 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి): యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మేరా యువభారత్ సంస్థ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యువజన సంఘాలకు క్రీడా సామాగ్రి అందజేయనున్నట్లు డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట్ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మొత్తం 120 యువజన సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు తలా 30 సంఘాల చొప్పున కేటాయింపు ఉంటుందని వివరించారు. క్రీడా సామాగ్రి కోసం దరఖాస్తు చేసుకునే యువజన సంఘాలు తప్పనిసరిగా రిజిస్టర్ అయి ఉండాలని, సంఘ సభ్యుల వయస్సు 18 నుంచి 29 సంవత్సరాల లోపు ఉండాలని సూచించారు. దరఖాస్తుతో పాటు యువజన సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ జిరాక్స్, బైలాస్ కాపీ, అలాగే గత ఐదు సంవత్సరాలుగా నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన పత్రికా ప్రకటనలు, ఫోటోలు జత చేయాలని తెలిపారు. దరఖాస్తు ప్రొఫార్మాను మేరా యువభారత్ కరీంనగర్ జిల్లా కార్యాలయం (బస్టాండ్ ఎదురుగా) నుండి పొందవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన యువజన సంఘాలు డిసెంబర్ 31, 2025 సాయంత్రం 5 గంటల లోపల పూర్తి దరఖాస్తులను అదే కార్యాలయంలో సమర్పించాలని కోరారు. యువత క్రీడల వైపు మరింతగా ఆకర్షితులై శారీరక, మానసిక అభివృద్ధి సాధించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ తెలిపారు.

## పార్లమెంట్లో గాంధీ పేరును తొలగించడంపై ఆగ్రహం

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర విమర్శ

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి, డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి): ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం గాంధీని కేవలం పథకాల నుంచే కాకుండా దేశ చరిత్ర నుంచే చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 1948లో గాడ్సే మహాత్మా గాంధీని శారీరకంగా హత్య చేశాడని గుర్తు చేసిన ఎంపీ, నేడు మోదీ ప్రభుత్వం గాంధీ



ఆలోచనలు, విలువలు, ఆయన పేరునే చంపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కోట్లాది పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం పూర్తిగా అన్యాయమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కాకుండా అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతోందని దుయ్యబట్టారు. ఆర్ఎస్ఎస్ అజెండాను దేశంపై బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని, 2047లో వికసిత్ భారత్ లక్ష్యంగా కాకుండా "గాంధీ ముక్త భారత్ 2047" దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాంధీ ఆలోచనలు, విలువలే భారత ప్రజాస్వామ్యానికి పునాదులని, వాటిని ఎవరూ చెరిపివేయలేరని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# మేయర్ ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**
స్థానిక నగర మేయర్ పునుకొల్లు నీరజను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా



ఆమె ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య కారణాల వల్ల ఇటీవల ఆమెకు సర్జరీ జరుగగా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు, గజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 18, ప్రజా జ్యోతి:**
క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



క్రిస్టమస్ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు శాంతాక్లాజ్, వేషధారణలతో పాటు నృత్యాలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. క్రిస్టమస్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేసే గొప్ప పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్టమస్ పండుగ యొక్క అసలైన సందేశమని తెలిపారు. క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ ప్రతి ఇంట్లో ప్రేమ, సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనీనా, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, జిల్లా అధికారులు, పాస్టర్లు ప్రభుదాస్, తిమోతి,ఐడీఓసీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మంత్రిని కలిసిన ఇబ్రహీమ్

**ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి గురువారం కొత్తగూడెం వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి యండి. ఇబ్రహీమ్ మా హృదయపూర్వకంగా కలిశారు.



గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మంత్రి అభినందించినట్లు ఇబ్రహీమ్ తెలిపారు.

# రాహుల్ , సోనియా గాంధీల పై బీజేపీది కక్ష సాధింపు చర్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు



చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై వేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. డిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీ కి చెంప పెట్టు వంటిదని అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలను రాజకీయంగా దెబ్బతీయలనే దురుద్దేశంతో బిజెపి అక్రమ కేసులు బనాయించి డిల్లీ హైకోర్టు సైతం దీన్ని రాజకీయ ప్రేరేపిత కేసులుగా పరిగణించి ఈడి చార్జిషీట్ ను తిరస్కరించిందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబం వారిది అని అలాంటి నాయకులపై బీజేపీ కుట్రకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. యావత్తు దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగ బద్ద సంస్థలను బీజేపీ తన స్వంత ప్రయోజనాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలానే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసింది అని విమర్శించారు. అనంతరం శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, స్వంత పూచీకత్తుపై విడుదల చేయనైనది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య,రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన



నరసింహారావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,కాపా ఆదినారాయణ,శెట్టి రంగారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కిలారి అనిల్, ఏలూరి రవికుమార్,ఫజల్, విప్లవ కుమార్,గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, జి వి వి ఎల్ నరసింహారావు,ఎదునూ సీతారాములు,ముళ్ళపూడి సీతారాములు, కోసూరి శ్రీనివాస్, బాలాజి నాయక్,లక్ష్మయ్య, లింగాల రవికుమార్,వేల్పుల మురళి,రత్నరాజు,రత్నాకర్,సంపటం నరసింహారావు ,జాకీర్



హుస్సేన్,దామా స్వరూప,అన్నపూర్ణ, లక్ష్మీ,సుకన్య, పమ్మి అశోక్,వెన్నపూస సీతారాములు,వసీం,మహమూద్ రాజీవ్ గాంధీ, అన్వేష్ గౌడ్,రాకేష్, దొడ్డా ప్రవీణ్,పత్తికొండ శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్,కొంగర సంగయ్య, ఫరీద్ ఖాద్రి సందీప్, నాగేశ్వరరావు,యశ్వంత్, కే నారాయణ,పుల్లారావు,మంగ,కుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు హాజరైన మట్టా

## క్రైస్తవులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం మట్టా

**సత్తుపల్లి డిసెంబర్18(ప్రజా జ్యోతి)**
క్రైస్తవులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



ఉంటుందని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. గురువారం పట్టణ శివారులోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,త్వరలో వారికి ఇండ్లు,క్రిస్టియన్ భవనం నిర్మాణ పనులు ప్రారంభం చేస్తాయని,క్రిస్టమస్ పండగ ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే పండుగని,ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలని తెలియజేశారు. అనంతరం హెూప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ శామ్యూల్ జాషువా సెమీ క్రిస్మస్ బోధనలు వివరించారు. హెూప్ మినిస్ట్రీస్ ద్వారా అనేకమందికి బోర్లు,మిషన్లు, చర్చిలు ఇస్తామని తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ప్రతి ఒక్కరికి క్రిస్మస్ వేడుకలను తెలియజేశారు. అందరూ కలిసి ప్రేమ విందును ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, తోట సుజలా రాణి, అలవాల కరుణాకర్,పాస్టర్లు,భక్తులు పాల్గొన్నారు.

# కేవీ బంజర గ్రామ బి.ఆర్.ఎస్. పార్టీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీలో చేరిక..

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి**
కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సమక్షంలో రఘునాధపాలెం మండలం కేవీ బంజర గ్రామ పంచాయతీ కి ఇటీవల





నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భూక్య సరిత,మాజీ సర్పంచ్ గుండు మనోహర్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ కావడం జరిగినది. తుమ్మల గతంలో చేసినటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరన్న, రెండో వార్డు సభ్యురాలు అజ్మీర పుష్పావతి మూడో వార్డు సభ్యురాలు జొన్నలగడ్డ శ్రీదేవి, నాలుగో వార్డు సభ్యుడు అజ్మీర రవి, ఐదో వార్డు సభ్యుడు భూక్య హుస్సేన్,గుజ్జర్లపూడి నాగేశ్వరరావు జొన్నలగడ్డ రామాచారి అల్లూరి శ్రీనివాస్ అజ్మీర మంగీలాల్, అయినబోయిన రవి ,కృష్ణ అలవాల సాయి, ఉప్పలయ్య సూర నరసింహారావు బానోత్ హర్ష బుక్కి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య వి వెంకటాయ పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు మరియు చంద్ర రాంబాబు నల్లమల ఆనంద్ ఆత్మ మాజీ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్ , పాల్గొనడం జరిగింది. అంతరం వీరందరు క్యాంపు కార్యాలయం లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని కలిసి గ్రామానికి సంబంధించిన సమస్యలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు మంత్రి ఆ గ్రామానికి సంబంధించిన అన్ని సౌకర్యాలు మరియు అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

# సింగరేణిలో వెల్ బేబీ షో కార్యక్రమం

**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 18 - ప్రజాజ్యోతి:**
కొత్తగూడెం ఏరియా, జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలు-2025 ను పురస్కరించుకొని ఉద్యోగులు వారి కుటుంబ మహిళల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కొత్తగూడెం ఏరియా లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలకు వెల్ బేబీ షో నిర్వహించారు. గురువారం ఉదయం 9.30 గంటలకు రుద్రంపూర్ డిస్పెంసరి నందు ఒకటి నుండి ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల చిన్నారులకు వెల్ బేబీ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిధిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించుటకు ముఖ్య ఉద్దేశం చిన్నారుల యొక్క ఆరోగ్య స్థితిగతులను డాక్టర్ తో చూపించుకొని వారికి తగిన ఆహార అలవాట్లను, పిల్లలు ఏ వయస్సు లో ఎంత బరువు ఉండాలి ఏ ఆహారం తీసుకోవాలి అను వాటిపై తెలుసుకొనుటకు ఈ వెల్ బేబీ షో కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మరియు ముఖ్యంగా చిన్నారులకు చిన్న వయసులో మొబైల్ ఫోన్లను అలవాటు చేయకూడదని తద్వారా వారి యొక్క మానసిక స్థితిపై ప్రభావం చూపి వారు మానసిక పరమైన వ్యాధులకు గురవుతున్నారని ఎక్కువ శాతం పిల్లలు ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ లకు ఎక్కువగా అలవాటు పడుతున్నందున వారికి సెల్ ఫోన్ లను దూరం పెట్టి ఫిజికల్ ఎక్సర్సైజ్ సంబంధించిన ఆటలను ఆడించాలని వెల్ బేబీ షో కార్యక్రమాన్నికి హాజరైన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళ వారంన కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం లో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకల నందు బేబీ కింగ్, బేబీ క్వీన్, ప్రిన్స్ %-% 1, ప్రిన్స్%-% 2, ప్రిన్సెస్ %-% 1, ప్రిన్సెస్ %-% 2 మొత్తం ఆరు (6) బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణితో పాటు లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి ఏజీఎం(పర్సనల్) జి. వి మోహన్ రావు, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి మురళీ, సేవా సెక్రెటరీ వై అనిత, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

# ముగిసిన కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు

**- విన్నర్ గా కొత్తగూడెం-కార్పొరేట్ జట్టు...**

**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 18 - ప్రజాజ్యోతి:**
సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం రుద్రంపూర్లో గత 3 రోజులపాటు అనగా నిర్వహించిన కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ పోటీలు గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ ఎంవీ నరసింహారావు, విశిష్ట అతిధిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ లు హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సంధర్భముగా ఇంచార్జ్ జిఎం ఎం.వి. నరసింహారావు మాట్లాడుతూ... 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కంపెనీ స్థాయి పురుషుల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 3 రీజియన్ లలో ఉన్న ఆరు (6) సింగరేణి కంపెనీ క్రికెట్ జట్టు



క్రీడాకారులు పాల్గొన్న ఈ క్రికెట్ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారు అని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. సింగరేణి సంస్థ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా గానే కాకుండా మానసికం గా కూడా చాలా దృఢం గా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన కొత్తగూడెం %ఀ% కార్పొరేట్ క్రికెట్ టీం క్రీడాకారులను అభినందించారు. క్రికెట్ పోటీలలో కొత్తగూడెం %ఀ% కార్పొరేట్ క్రికెట్ టీం విజేతగా నిలువగా, మణుగూరు %ఀ% ఇల్లందు రన్నర్ గా నిలిచిన టీంలకు ముఖ్య అతిధిగా హాజరైన ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ ఎంవీ నరసింహారావు, విశిష్ట అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్ గార్లు బహుమతులను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో గెలుపొందిన కొత్తగూడెం అండ్ కార్పొరేట్ క్రికెట్ టీం కోల్ ఇండియా స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరిచి క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని కనపరిచిగెలవాల్సిందిగా కోరుకుంటున్నామని, పోరాడి ఓడిన జట్లు భాధపడకుండా, క్రీడా స్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి గెలుపొందాలని కోరుకుంటున్నామన్నారు. టాస్ గెలిచి కొత్తగూడెం కార్పొరేట్ క్రికెట్ ఫీలింగ్ ఎంచుకొనగా ముందుగా బ్యాటింగ్కు వచ్చిన ఇల్లందు



మనుగూరి టీం 20 ఓర్లకు నాలుగు వికెట్లు కోల్పోయి 1505 పరుగులను చేయడం జరిగింది ఈ లక్ష్య చేధానలో కొత్తగూడెం %ఀ% కార్పొరేట్ టీం 18 ఓవర్ల రెండు బాల్ లో ఆరు వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలవడం జరిగింది మరియు ముఖ్యంగా ఈ యొక్క ఫైనల్ మ్యాచ్లో సాయి రాకేష్, ఫిట్టర్, పీవీకే.5ఇంక్లైన్ అత్యుత్తమ ప్రదర్శన ఘనపరిచి 82 పరుగులతో నాటౌట్ గా ఉండి కొత్తగూడెం %ఀ% కార్పొరేట్ టీమును విజేతగా నిలపడంలో ఎంతగానో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిఎంతో పాటు జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, ఎజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కొత్తగూడెం ఏరియా ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర రావు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్%ఀ%పిసి, ఈ%ఀ%ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, ఫైనల్ మ్యాచ్లో పాల్గొన్న జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం

- రాజ్యాంగంలోని లొసుగులను వాడుకుంటున్నారు
- ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జాగృతి జనం బాట
- దర్గాలో మౌలిక వసతులు కల్పించాలి
- గ్రామపంచాయతీ ఎన్నికలకు, పార్టీలకు సంబంధం ఉండదు
- ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:** ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ, బిఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇల్లందు మండలంలోని సత్యనారాయణపురంలో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా ను గురువారం కల్వకుంట్ల కవిత దర్శించగా దర్గా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని లొసుగులను వాడుకోని ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడం జరుగుతుందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జాగృతి జనం బాట నిర్వహించనున్నట్లు తెలిపారు. దర్గాలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు, పార్టీలకు సంబంధం ఉండదని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాలలో తిరుగుతూ, ప్రతి జిల్లాలో రెండు రోజులు ఉంటూ స్థానిక సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 25న యాత్ర ప్రారంభించడం జరిగిందని, పంచాయతీ ఎన్నికలు రావడం వలన 15 రోజులు యాత్రను నిలిపివేసి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అయిపోయినందున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తెలంగాణ జాగృతి జనం బాటను తిరిగి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇల్లందులో గల హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా విషయంలో చాలా ఏళ్ల క్రితం ఫారెస్ట్ శాఖ ఇబ్బందులు పెడుతూ ఉంటే తన దృష్టికి రావడంతో వాటిని ఆపడం జరిగిందన్నారు. ఉర్సు ఉత్సవాలకు లక్షలాది భక్తులు రావడం జరుగుతుందని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం సరికాదన్నారు. 8 హెక్టార్ల స్థలంలో గల దర్గాలో హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతికగా రాముని ఆలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు దర్గా విషయంలో అటవీ శాఖ ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దర్గాకు మహిళలు అధిక సంఖ్యలో వస్తున్నందున వారికి మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. దర్గాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారిని



గెలిపిస్తారని, దానికి మేము ఎక్కువ గెలిచాం.. మేమే ఎక్కువ గెలిచామని గొప్పలు చెప్పుకోవడం సరికాదని హితవు పలికారు. పార్టీ గుర్తులతో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్లు, కౌన్సిలర్స్ ఎన్నికలు పార్టీ బలాబలాలను నిర్దేశిస్తాయని గుర్తు చేశారు. గ్రామాలలో సర్పంచులు లేకనే గ్రామాల అభివృద్ధి కుంట పడుతుందని ప్రభుత్వం గతంలో చెప్పడం జరిగిందని, ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలు పూర్తయినందుల గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించడం జరిగిందని, ప్రధానంగా మహిళలకు ఉపయోగపడే పథకాలను మరిచిపోవటం ఏమిటని ప్రశ్నించారు. పెన్షన్లు పెంచడం లేదని, అర్హులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళటం ఏమిటని, ఒకవేళ వేరే పార్టీలోకి



వెళ్లాలనుకునే వారు వారి పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బాధ్యులు, దర్గా సభ్యులు పాల్గొన్నారు.

## రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం

మొదటిపేజీ తరువాయి..

వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండింతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు. ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే.. ఈ రోజు వరకు కూడా 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. 'యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ల ఃఖా పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి..' అని వ్యాఖ్యానించారు.

## ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

మొదటిపేజీ తరువాయి..

చేయించుకున్నందుకు ఆధారాలతో సహ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. భైంసా ఎన్‌బీ నగర్‌లో నివాసముండే ఒకరు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్, ఎఫ్‌టీఏ బిల్లు కోసం సీనియర్ అసిసెంట్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం దాడులు చేసి భీమనన్ను పట్టుకున్నారు.

## జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధంకండి

మొదటిపేజీ తరువాయి..

ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లేటులో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ



ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేదని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

## పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

**పసుపు బియ్యంపై ప్రమాణాలు**
**ఒకటి రెండు ఓట్లతో ఓటమి.. గెలుపు**
**టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు**
**రీకౌంటింగ్‌లోనూ ఒక్క ఓటుతో విజయం**
**పెద్దపల్లిలో విజయం సాధించిన గంట రమేశ్**

**హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి. ఒకే కుటుంబంలో కొందరు పరస్పరం పోటీ పడ్డారు. డబ్బులు ఇచ్చిన ఓటేయలేదని కొందరు ఆక్రోశించారు. పసుపు బియ్యం పట్టుకుని ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌంటింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. భైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి దెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన దెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్ఎస్ బలపరిచిన దెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండ లం భూక్యాతండా సర్పంచ్ స్థానానికి తొలు త ఎనిమిది మంది నామినేషన్ వేశారు. కాంగ్రెస్ బలపరిచిన మదన్‌కు మద్దతు ఇవ్వాలని తండావాసుల నిర్ణయంతో ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. చివరి రోజు బీఆర్ఎస్ బలపరిచిన రమావత్ శ్రీకాంత్ సైతం విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా, మూడు నిమిషాలు ఆలస్యం కావడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. మూడో విడతతో మూడు ఓట్ల అధిక్యంతో శ్రీకాంత్ గెలిచాడు. అదృష్టం వరించిన అభ్యర్థులు నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బెల్గాం తండా సర్పంచ్‌గా జాదవ్ గోకుల్‌దాస్ టాస్ ద్వారా ఎన్నికయ్యాడు. బెల్గాం తండా జీపీలో అనిల్, జాదవ్ గోకుల్‌కు 192 చొప్పున సమాన ఓట్లు వచ్చాయి.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ నేతకాని కృష్ణయ్య

**నార్కట్ పల్లి, డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మందుల నర్సింహ తల్లి మందుల యాదమ్మ నిన్న రాత్రి అకాల మరణంతో మృతిచెందగా . ఆమె పార్థివ దేహానికి సర్పంచ్ నేతకాని కృష్ణయ్య పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో రేగట్టె రాజశేఖర్ రెడ్డి, వరాల రమేష్, రేగట్టే నవీన్ రెడ్డి,కొండేటి వేణు, దొడ్డి యాదయ్య, చంద్రయ్య, గణేష్, శేఖర్,శివ, శ్రీకాంత్,యాదయ్య, సాయికుమార్, శంకర్, మహేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు.








Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967